# సూర్య వెలుగు

జాతీయ తెలుగు దినపత్రిక

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 29 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 302/ పేజీలు : 8 / వెల : రూ.5/-





ఏపీకి మరో వందే భారత్..

## రైతులకు మరో శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్..

- ఇటీవల రుణమాఫీ కాని రైతులకు శుభవార్త వచ్చేసింది
- వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారు
- తప్పులను సరిచేసినట్లు సీఎంఓ నుంచి సమాచారం

..2వ పేజీలో



- అర్హులైన రైతుల ఖాతాల్లో మొత్తం 18 వేల కోట్ల రూపాయలు జమ
- అయితే అర్హతలు ఉన్నా కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు
- ఇలాంటి వారి సంఖ్య 3 లక్షల పై చిలుకు వరకు ఉందని ప్రభుత్వం అంచనా
- ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు..రైతుల వివరాలు సేకరణ
- ఆ రైతుల ఖాతాల్లో రుణమాఫీ మొత్తాన్ని ప్రభుత్వం జమ చేసే అవకాశం ఉంది
- రైతు భరోసా పథకంపైనా కీలక నిర్ణయం తీసుకోనుంది తెలంగాణ ప్రభుత్వం

## ఆరు నెలల్లో కర్నూలుకు... హైకోర్టు బెంచ్!

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నాం | సాధ్యమైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేస్తాం

- వైకాపా ప్రభుత్వం న్యాయరాజధాని పేరుతో ప్రజల్ని మోసం చేసింది
- కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని మాత్రమే ఎన్నికల్లో హామీ ఇచ్చాం
- అసెంబ్లీలో ప్రకటనకు ముందే బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాం
- బెంచ్ శాశ్వత భవన నిర్మాణానికి ఏడాదిన్నర పట్టొచ్చు
- లోకాయుక్త, హెచ్ఆర్సీ కార్యాలయాలూ కర్నూలులోనే ఉంటాయి
- కర్నూలు నుంచి కార్యాలయాల తరలింపు అనేది వైకాపా దుష్ప్రచారమే
- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నామని, సాధ్యమైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేస్తామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. “వైకాపా ప్రభుత్వం న్యాయరాజధాని పేరుతో ప్రజల్ని మోసం చేసింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని మాత్రమే ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అసెంబ్లీలో ప్రకటనకు ముందే బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించాం. బెంచ్ శాశ్వత భవన నిర్మాణానికి ఏడాదిన్నర పట్టొచ్చు. ఆరు నెలల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ పూర్తయ్యే అవకాశముంది. లోకాయుక్త, హెచ్ఆర్సీ కార్యాలయాలూ కర్నూలులోనే ఉంటాయి. కర్నూలు నుంచి కార్యాలయాల తరలింపు అనేది వైకాపా దుష్ప్రచారమే” అని మంత్రి తెలిపారు.







## సమస్యలపై... అధ్యయనం..

- తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం
- రాష్ట్రంలో మెరుగైన విద్య అందించేందుకు
- అవసరమైన సలహాలు, సూచనలు
- కమిషన్ పర్యటనకు సహకరించడంతోపాటు..
- అవసరమైన చర్యలు చేపట్టాలి

**హైదరాబాద్ :** తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో మెరుగైన విద్య అందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేసేందుకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి నేతృత్వంలో కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్, వెంకటేశ్, జ్యోత్స్నలు పర్యటన చేపట్టారు. గురువారం నుంచి డిసెంబరు 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో పర్యటించి.. అక్కడి పరిస్థితులను కమిషన్ సభ్యులు పరిశీలించ నున్నారు. ఇవాళ సంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్‌లలో కమిషన్ పర్యటించనుంది. ఈ నేపథ్యంలో కమిషన్ పర్యటనకు సహకరించడంతోపాటు.. అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.





## నారావారి పల్లెలో రామ్మూర్తినాయుడి కర్మక్రియలు..

హాజరైన సీఎం చంద్రబాబు

రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీనటుడు నారా రోహిత్ నిర్వహించిన కర్మక్రియలు

**చంద్రగిరి:** నారావారి పల్లెలో సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేశ్‌తో పాటు నారా కుటుంబసభ్యులు హాజరయ్యారు. రామ్మూర్తినాయుడు కుమారుడు, సినీనటుడు నారా రోహిత్ కర్మక్రియలు నిర్వహించారు. మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్‌తో పాటు పలువురు తెదేపా ఎమ్మెల్యేలు, నేతలు హాజరయ్యారు.




## నకిలీ బంగారు కడియాల దందా.. గుట్టు రట్టు!



- సూర్య వెలుగు కథనాలు అక్షర సత్యాలు..!
- కమీషన్, ప్రమోషన్ల కోసం ప్రవేట్ ఫైనాన్స్
- బ్యాంక్ మేనేజర్లు అడ్డదారిలో గోల్డ్ రుణాలు
- నౌకరీ కాపాడుకోవాలని మేనేజర్లు ఎత్తుకు పై ఎత్తులు
- నకిలీ బంగారు గాజులు ఆన్ లైన్ లో విక్రయాలు
- మోసపోయామంటున్న కొనుగోలు చేసిన కస్టమర్లు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**మణుగూరు నవంబర్ 28 సూర్య న్యూస్:** వివిధ ప్రవేట్ గోల్డ్ లోన్ బ్యాంక్ లో పనిచేసిన అనుభవంతో నకిలీ బంగారు కడియాలు తాకట్టుపెట్టి కోట్లు కొట్టేసిన ఉందాంతంను సూర్య వెలుగు దిన పత్రికలో ఇత్తడికి పుత్తడి పూత, నకిలీ బంగారం తనఖా కలకలం, నకిలీ బంగారం లెక్క తేలేనా.? వరుస కథనాలు ప్రచురించిన విషయం విధితమే. ఆయా ప్రవేట్ గోల్డ్ లోన్ బ్యాంక్ ఉన్నత స్థాయి సిబ్బంది ఆడిట్ చేయడంతో అసలు రంగు బయట పడింది. వంశీ కృష్ణ వివిధ ప్రవేట్ గోల్డ్ లోన్ బ్యాంక్ ల్లో పని చేసిన అనుభవంతో ఈజీ మని


నకిలీ బంగారం లెక్క తేలేనా?

మల్లగుల్లాలవుతున్న ప్రైవేట్ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు

సూర్య


ఇత్తడికి పుత్తడి పూత..!

సూర్య

www.suryavelugu.in

05 Nov 2024 - Page 4


నకిలీ బంగారం తనఖా కలకలం..!

పసిడి కడియాలతో మూడు కోట్లకు టోకరా...!..కమీషన్ల కోసం తనిఖీలను మరిచిన బ్యాంక్ మేనేజర్లు

ఆడిట్ తో వెలుగు చూసిన భాగోతం..ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన నకిలీ గోల్డ్ వ్యవహారం

సూర్య

www.suryavelugu.in

07 Nov 2024 - Page 4

కోసం పూజారి శ్రీనివాస్ తో కలిసి మణుగూరు పట్టణంలో ఉన్న గోల్డ్ లోన్లు ఇచ్చే అన్ని ప్రవేట్ సంస్థలలో బినామీల పేరులతో నకిలీ బంగారు కడియాలు కుదవ పెట్టి కోట్లలో రుణాలు తీసుకున్నారు. ఆయా గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లు కమిషన్లు, ప్రమోషన్ల కోసం వాటిని నకిలీ బంగారు కడియాలను అప్రైజర్ పరిశీలన చేయకుండానే అడ్డదారిలో రుణాలు అప్రూవల్ ఇచ్చేశారు.

**ఆన్ లైన్ లో నకిలీ బంగారు కడియాలు విక్రయాలు...** ఆడిట్ లో నకిలీ బంగారు కడియాలు అని తేలడంతో ఆయా ప్రవేట్ గోల్డ్ బ్యాంక్ మేనేజర్లు ఉద్యోగాలకు ఎసరు వస్తుందని గ్రహించి వాటిని ఆన్ లైన్ విక్రయాలు చేశారు. వాటిని విక్రయించిన కస్టమర్లు నకిలీ వని తేలడంతో మోసపోయామని గ్రహించి ఆందోళన చెందుతున్నారు. నకిలీ బంగారు కడియాలను, గాజులను ఆన్ లైన్ అక్షన్ లో పెట్టి విక్రయించిన గోల్డ్ లోన్ ఫైనాన్స్ సంస్థలపై కస్టమర్లు పోలీసులకు పిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నకిలీ బంగారం కుదవ పెట్టిన ముఠా, ఆన్ లైన్ లో విక్రయించిన ప్రవేట్ ఫైనాన్స్ సంస్థల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనితో సూర్య వెలుగు కథనాలు అక్షర సత్యాలు అంటూ పాఠకులు ప్రశంసలు కురిపించారు.

**మణుగూరు ఎస్.హెచ్.ఓ విడుదల చేసిన ప్రెస్ నోట్..** గతంలో మణుగూరు పోలీస్ స్టేషన్లో ఇండల్ మనీ మణుగూరు

..2వ పేజీలో

# నకిలీ బంగారు కడియాల దందా గుట్టు రట్టు

**(మొదటిపేజి తరువాయి)** బ్రాంచ్ వారు తమ బ్రాంచ్లో వంశీకృష్ణ, పూజారి శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారు గాజులు పెట్టి లోన్లు తీసుకున్నారని ఫిర్యాదు చేయగా అట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. అదేవిధంగా మణుగూరులో ఇద్దరు వ్యక్తులు మరికొంతమంది వారి స్నేహితుల ద్వారా ప్రవేటు బ్యాంకుల్లో మరియు గోల్డ్ ఫైనాన్స్ సంస్థల్లో చాలా చోట్ల ఇదేవిధంగా నకిలీ బంగారపు గాజులు, ఇతర బంగారు ఆభరణాలు పెట్టి కూడా లోన్లు తీసుకోవడం జరిగిందని మా విచారణ లో తెలిసింది. అయితే ఇట్టి విషయాన్ని స్థానికంగా ఉన్న కొందరు గోల్డ్ ఫైనాన్స్ సంస్థ మేనేజర్లు ఈ విషయాన్ని దాచిపెట్టి వారు కూడా అట్టి నకిలీ బంగారపు గాజులను, నకిలీ బంగారపు ఆభరణాలను ఆన్లైన్లో పెట్టి అమాయకపు కస్టమర్లకు విక్రయించడం జరిగింది. ఇందులో భాగంగా మణుగూరు లో ఉన్న ఏ.యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అనే



ఫైనాన్స్ సంస్థ వారు ఇటీవల గోల్డ్ యాక్షన్ లో ఇట్టి నకిలీ బంగారపు ఆభరణాలను అమాయకపు కష్టమర్లకు రూ. 13 లక్షలకు అమ్మినట్టుగా తెలిసింది. తద్వారా వారు వెరిఫై చేయగా అది నకిలీ వని వారు పోలీస్ స్టేషను సంప్రదించడం జరిగింది. ఇందుమూలంగా మణుగూరు మండల, పరిసర ప్రాంతంలో ఉన్న అన్ని రకాల ప్రైవేటు, ప్రభుత్వ సంబంధిత బ్యాంకులు ఫైనాన్స్ సంస్థలకు తెలియజేయునది ఏమనగా మీ వద్ద పూజారి శ్రీనివాస్, వంశి అన్న వ్యక్తులు మీ సంస్థలలో నకిలీ బంగారు గాజులు లేదా ఇతర ఆభరణాలు మీ దగ్గర ఏదైనా ఆభరణాలు లోన్ పెట్టినట్లయితే అట్టి ఆభరణాలు చెక్ చేసి వాటికి సంబంధించిన సమాచారం వెంటనే మణుగూరు పోలీస్ శాఖ వారినీ సంప్రదించాల్సిందిగా తెలియజేయడమైనది.

## మళ్లీ కొండెక్కిన కూరగాయలు..

**కేజీ చిక్కుడు రూ.100, సొరకాయ రూ.50, టమాటా రూ.70**

**కార్తీక మాసం పుణ్యమాని కూరగాయల ధరలు మళ్లీ కొండెక్కి కూర్చున్నాయి. మాంసాహారినిక సరిసమానంగా కూరగాయల ధరలు పలుకుతున్నాయి. దీంతో సామాన్యులు కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..**

**భద్రాద్రి :** కార్తీక మాసం మరికొన్ని రోజుల్లో ముగియనుంది. అయినా బహిరంగ మార్కెట్లలో కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. సాధారణంగా కార్తీక మాసంలో




మాంసాహారానికి చాలా మంది దూరంగా ఉంటారు. దీంతో ఈ నెల మొత్తం శాఖాహారమే తీసుకుంటారు. దీంతో ప్రతీయేట ఈ మాసంలో చికెన్, మటన్ ధరలు తగ్గుతుం టాయి. ఇక ఈసారి కూడా చికెన్ ధర రూ.180కి చేరింది. అయితే కూరగాయల ధరలు మాత్రం అనూహ్యంగా పెరిగాయి. ఏకంగా మాంసాహారానికి చేరువలో కాయగూరలు, ఆకుకూరల రేట్లు తిష్టవేశాయి. స్థానికంగా ఉద్యాన పంటలు సాగవుతున్నా ధరలు మాత్రం మండిపోతున్నాయి. అధిక ధరల కారణంగా సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఇంతటి ధరలు మునుపెన్నడూ చూడలేదంటూ పెదవివిరుస్తున్నారు. కార్తీక మాసంలో ఎక్కువ శాతం మంది భక్తులు వివిధ దేవుళ్ల మాలలు ధరించడం, వారు పూర్తిగా శాఖాహారానికే పరిమితం కావడం, వారి కుటుంబాలు కూడా దాదాపు 30 నుంచి 40 రోజులపాటు శాఖాహారమే తీసుకోవడం కారణంగా వ్యాపారులు కూరగాయల ధరలు అమాంతం పెంచేశారు. ముఖ్యంగా భద్రాద్రి జిల్లాలో కూరగాయల ధరలు అమాంతంగా పెరిగాయి. ఇక్కడ నీటి వనరులున్న అధికంగా ఉండటంతో కూరగాయలు, ఆకుకూరల సాగు గణనీయంగా జరుగుతోంది. అయినా ప్రజల వినియోగానికి ఇవి సరిపోవడం లేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. మరోవైపు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గిందని, అందువల్లనే ధరలు ఒక్కసారిగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే కొందరు వ్యాపారులు మాత్రం లాభాల కోసం డిమాండ్‌ను బట్టి ధరలను పెంచుతున్నారు. ముఖ్యంగా కేజీ చిక్కుడు కాయల ధర రూ.100కుపైగా పలుకుతోంది. కేజీ టమాటా రూ.50 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. రూ.10కి విక్రయించే చిన్న సొరకాయ ఏకంగా రూ.50కి చేరింది. ఇక ఆకుకూరల ధరలైతే చుక్కలకు చేరాయి. రూ.20కి చిన్నవి మూడు కట్టలు మాత్రమే ఇస్తున్నారు. 3 నిమ్మకాలు రూ.20, ఉల్లి కేజీ రూ.60.. ఇలా అన్ని కూరగాయల ధరలు పెరిగిపోయాయి. కూరగాయల ధరలు ఇంతలా పెరగడం ఎప్పుడూ చూడలేదని వినియోగదారులు వాపోతున్నారు. ఈ ధరలు చూస్తే కొనే పరిస్థితి, తినే పరిస్థితి కన్పించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఒక్క భద్రాద్రి జిల్లాలోనే కాదు తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల కూరగాయల ధరలు ఇదే మాదిరి ఉన్నాయి.

## తెలంగాణాలో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స్

కమ్మర్గాం- మురళిగూడ మధ్య అటవీ ప్రాంతాంలోని చెరువు వద్ద మూడు ఇండియన్ వైల్డ్ డాగ్స్ స్థానిక యువకుల కెమెరాకు చిక్కాయి. పెంచికల్ పేట రేంజ్ పరిధిలో సుమారుగా ఐదు నుంచి పది ఏసియన్ వైల్డ్ డాగ్స్ ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెప్పారు. అంతరించిపోతున్న జాతుల్లో ఒకటైన వైల్డ్ డాగ్స్ కి ఎవరైనా హాని తలపెడితే కఠిన చర్యలు ఉంటాయంటూ అటవిశాఖ హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణలో నల్లమల, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల ఆడవులను పెద్దపులులతో పాటు అరుదైన వన్య ప్రాణులు ఆవాసంగా చేసుకోవడం, జీవ వైవిధ్యానికి వేదిక కావడం విశేషమంటున్నారు పర్యావరణ నిపుణులు. ఈ అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స్ దేశంలోని పెంచ్ నేషనల్ పార్క్ , సత్పురా నేషనల్ పార్క్ , డోబా నేషనల్ పార్క్ , దక్షిణ కర్ణాటక రాష్ట్రంలోని బందీపూర్ ఇంకా నాగర్‌హోల్ నేషనల్ పార్క్ లలో కనిపిస్తాయి. మధ్య భారతదేశం, పశ్చిమ, తూర్పు హిమాలయాలలో, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్‌లలో కూడా వీటిని చూడవచ్చని తెలిపారు.

## ఏపీకి మరో వందే భారత్..

**కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ!**

**సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ వందే భారత్‌లో అధునాతన సదుపాయాలు ఉన్నాయి. టెక్నాలజీతో కూడిన రైలు. ఈ రైలుకు ఇతర రైళ్లకంటే టికెట్ ధర ఎక్కువ ఉన్నప్పటికీ డిమాండ్ మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మరికొన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను నడిపేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది..**

భారత రైల్వే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని సరికొత్త ట్రైన్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రతి రోజు లక్షలాది మంది ప్రయాణించే రైల్వేలో హైస్పీడ్ రైళ్లను



ప్రవేశపెడుతోంది. ఇక ప్రయాణికుల ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అన్ని ప్రాంతాలను అనుసంధానం చేసేలా రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఈ వందేభారత్‌కు దేశ వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తోంది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ వందే భారత్‌లో అధునాతన సదుపాయాలు ఉన్నాయి. టెక్నాలజీతో కూడిన రైలు. ఈ రైలుకు ఇతర రైళ్లకంటే టికెట్ ధర ఎక్కువ ఉన్నప్పటికీ డిమాండ్ మరింతగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మరికొన్ని వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లను నడిపేందుకు కేంద్రం చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఏపీకి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విశాఖపట్నం %-% తిరుపతి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకురావాలని టీడీపీ ఎంపీ, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ కోరారు. ఈ అంశంపై ఆయన రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను సైతం కలిశారు. విశాఖ- తిరుపతి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలని ఎంపీ మంత్రిని కోరారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ నిర్మాణంపై కృతజ్ఞతలు తెలిపారు. వాల్తేరు డివిజన్‌ను అలాగే కొనసాగించాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. అంతేకాకుండా విశాఖ-బెంగళూరు మధ్య ప్రతి రోజు రైలు నడపాలని కోరారు. రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ శ్రీభారత్.. విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు దువ్వాడలో అలాగే చూడాలని కోరారు. ఎంపీ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

## కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన ఐపీఎస్ ఆఫీసర్స్ సంఘం..

మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖండించింది. సిరిసిల్ల కలెక్టర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలకు తెలంగాణ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కౌంటర్ ఇచ్చింది. నిబద్ధత కలిగిన హెూదాలో ఉన్న ఆల్ ఇండియా సర్వీస్ అధికారిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఐపీఎస్‌లు తప్పు పట్టారు. ఒక సభలో ప్రసంగిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల కలెక్టర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆయనొక సన్నాసి, కాంగ్రెస్ కార్యకర్త అనే నిందలు వేస్తూ కలెక్టర్ హెూదాలో ఉన్న వ్యక్తిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ చేసిన ఈ వాక్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదని అధికారులు భావిస్తున్నారు. త్వరలో తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అప్పుడు ఈ అధికారులు అందరినీ గుర్తుపెట్టుకుంటామని కేటీఆర్ కలెక్టర్‌ని ఉద్దేశిస్తూ హెచ్చరించారు. కలెక్టర్‌నే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసులందరీని కూడా గుర్తుపెట్టుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. దీంతో తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. ఒక ప్రెస్ నోటును రిలీజ్ చేస్తూ కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించింది.

## నిర్మానుష్య ప్రదేశంలోకి... డ్రోన్ పంపిన పోలీసులు..

**చెట్ల పోదల మాటున చిక్కారుగా**

బ్లేడ్ బ్యాచ్..గంజాయి గ్యాంగ్.. తాగుబోతులు ముఠా.. ఇలా ఎవరైనా సరే.. ఇకపై బహిరంగ ప్రదేశాల్లో ఓవరాక్షన్ చేస్తే కుదరదు. పోలీసులు.. డ్రోన్లతో మీ వైపు దూసుకువస్తున్నారు. అక్కడ తప్పిం చుకున్నా.. విజువల్స్ సాయంతో మిమ్మల్ని పసిగట్టి ఇంటికి వచ్చి మరీ తోలు తీస్తారు. డ్రోన్లతో తాగుబోతులకు, పేకాట రాయు ళ్లకు దడ పుట్టిస్తున్నారు పోలీసులు. బహిరంగంగా లిక్కర్ లాగిస్తున్న వారిని హడలెత్తిస్తున్నారు. పేకాట దందాలకు చెక్ పెడుతున్నారు. అనంతపురం శివారు ప్రాంతాల్లో ఆకతాయుల ఆట కట్టించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నారు పోలీసులు. పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో తాగేస్తున్న మందుబాబులకు దడ పుట్టిస్తున్నారు. గంజాయి మత్తులో జోగుతున్న వ్యక్తుల భరతం పడుతున్నారు. తాజాగా ఆకాశంలో నుంచి ఒక్కసారిగా దూసుకువచ్చిన డ్రోన్లను చూసి తాగుబోతులు, పేకాటరాయుళ్లు పరుగులు పెట్టారు. శివారు కాలనీల్లో చట్టవ్య తిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న.. నిందితులపై నాలుగు కేసులు నమోదు చేశారు. నేరాల నియంత్రణకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు ఏపీ పోలీసులు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతున్నారు. మున్ముందు వణుకుపుట్టించేలా యాక్షన్ ఉంటుందంటున్నారు పోలీసులు.

## అయ్యప్ప మాలలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్

**అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు ఎంత నియమ నిష్టలతో ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే అయ్యప్ప మాలతో విధులకు హాజరైన ఓ డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ నిర్వహించడం భక్తుల ఆగ్రహానికి దారితీసింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్టీసీ డిపోలో ఈ ఘటన వెలుగుచూసింది.**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఆర్టీసీ డిపో సెక్యూరిటీ సిబ్బంది చేసిన పని ఆందోళనకు దారి తీసింది. అయ్యప్ప మాల ధరించి విధులకు వచ్చిన ఆర్టీసీ డ్రైవర్ నాగరాజుకు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ నిర్వహించారు. దీంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు డ్రైవర్లకు నిర్వహించే బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో భాగంగా అయ్యప్ప మాల ధరించిన నాగరాజుకు




ఆర్టీసీ కానిస్టేబుల్ హేమలత బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించారు. అయితే, అయ్యప్ప మాల ధరించి ఉపవాసం ఉండటంతో, తనపై బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేయవద్దని నాగరాజు కోరినా.. కానిస్టేబుల్ హేమలత పట్టించుకోకుండా.. టెస్ట్ కంప్లీట్ చేశారు. దీంతో అయప్ప భక్తులు ఆందోళనకు దిగారు. తొర్రూరు ఆర్టీసీ డిపో ముందు నిరసన వ్యక్తం చేశారు. అధికారుల చర్యలు అయ్యప్ప స్వామి ఆచారాలను అవమానపరిచేలా, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు ఆరోపించారు. దీనిపై డిపో మేనేజర్ ప్రవర్తన సైతం సరిగా లేదని భగ్గుమన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని అయ్యప్ప భక్తులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. అయితే ఆర్టీసీ అధికారులు క్షమాపణ చెప్పేదాకా దీక్షను విరమించుకోమని డిమాండ్ చేశారు భక్తులు. వివాదం మరింత పెద్దదయ్యే అవకాశముందని భావించిన ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి ఘటనపై స్పందించారు. అయ్యప్ప భక్తులకు క్షమాపణలు చెప్పారు. భవిష్యత్తులో డిపోలోని ఉద్యోగుల ఆచారాలను గౌరవిస్తామని హామీ ఇచ్చారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా సిబ్బందికి కౌన్సిలింగ్ ఇస్తామని తెలిపారు.

## తిరుమలలో అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు రంగం సిద్ధం..

**త్వరలో అన్నిసేవలకు ఆధారే ఆధారం..**

**కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పాపాలను పోగొట్టుకునిసద్గతి పొందాలని భక్తులు భావిస్తారు. అందుకనే తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి కూడా స్వామివారి దర్శనం కోసం తిరుమలకు విచ్చేస్తారు. అటువంటి పవిత్ర పుణ్య క్షేత్రం కలియుగ వైకుంఠంగా భాసిల్లుతున్న తిరుమలలో అవినీతి పనులు జరుగుతున్నాయని ఎప్పటి నుంచో ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. అక్రమార్కులకు చెక్ పెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది.**

తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతోంది. దీంతో ముదస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న వారు కూడా దర్శనం కోసం, గదుల కోసం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంటుంది. అటువంటిది..



స్వామివారి దర్శనం కోసం ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు లేకుండా తిరుమలకు చేరుకునే భక్తుల పాట్లు చెప్పనలవి కాదు.. దీంతో కొంత మంది భక్తులు దళారులను ఆశ్రయిస్తున్నారు. కొన్ని సార్లు స్వామివారి దర్శనం పేరుతొ లక్షలు లక్షలు పోగొట్టుకుని పోలీసులకు ఫిర్యాదు చేసిన భక్తులు కూడా ఉన్నారు. అయితే శ్రీవారి సేవా టికెట్లు, వసతి గదులను నకిలీ ఐడీ కార్డ్స్ తో తీసుకుని అక్రమాలకు పాల్పడుతున్న వారికి చెక్ పెట్టేందుకు టీటీడీ సిద్ధమైంది. దళారుల ఆగడాలకు అడ్డు కట్ట వేసేందుకు ఆధార్ ను పలుసేవలకు అనుసంధానం చేయనుంది. స్వామివారి వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు ఆన్ లైన్ లో, ఆఫ్ లైన్ లో సమర్పిస్తున్న ఐడీ కార్డులు ఒకటేనా, కాదా అనే విషయం తెలుసుకునే వ్యవస్థ ఇప్పటి వరకూ లేదు. దీంతో కొంతమంది అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ విషయం టీటీడీ ఈఓ శ్యామలరావు దృష్టికి చేరుకుంది. దీంతో ఆయన ఆన్?లైన్, ఆఫ్?లైన్ సేవలపై సమీక్ష నిర్వహించి ఐటీ విభాగంలో ఉన్న కొన్ని లోపాలను అడ్డం పెట్టుకుని స్వామివారి దర్శనం, వసతి గదుల విషయంలో అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు.

**అధర్ తో దందా నడుపుతోన్న అక్రమార్కులు..** స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇచ్చే వసతి గదుల కేటాయింపులో పలు అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. ఒకే ఆధర్ నెంబర్, ఒకే మొబైల్ నంబరు, ఈ- మెయిల్ తో ఎక్కువగా వసతి గదులు బుక్ అయినట్లు గుర్తించారు. కరెంటు బుకింగ్?లో ఇచ్చే గదులను రకరకాల గుర్తింపు కార్డులను చూపించి .. వాటిని తీసుకుని.. అవసరం అన్న భక్తులకు ఎక్కువ ధరకు తిరిగి అద్దెకు ఇస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఈ దందాకు చెక్ పెట్టేందుకు టీటీడీ సిబ్బంది రంగంలోకి దిగింది. ఫెషియల్ రికగ్నిషన్ వ్యవస్థని ఏర్పాటు చేయాలనీ.. ఆధార్ ను అన్ని సేవలకు అనుసంధానం చేయాలనీ భావిస్తోంది. ఇలా చేయడం వలన తిరుమల లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అని భావిస్తోంది

**యూఐడీఏఐ ప్రతినిధులతో టీటీడీ సిబ్బంది సమావేశం...** ఇప్పటికే యూఐడీఏఐ ప్రతినిధులతో టీటీడీ సిబ్బంది సమావేశమయ్యారు. తిరుమలలోని శీవారి పలు సేవలకు ఆధార్ మను అనుసంధానం చేసే విషయంపై చర్చించారు. ఆధార్ చట్టం-2016 ప్రకారం సేవలు వినియోగించుకోవచ్చు అని.. అయితే దీని కోసం రెండు సంవత్సరాలకు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.20 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని టీటీడీకి తెలియజేశారు యూఐడీఏఐ సిబ్బంది. అంటే ఆధార్ గుర్తింపునకు 40 పైసలు, ఈకేవైసీకి రూ.3.40 పైసలు టీటీడీ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ విషయంపై టీటీడీ బోర్డు ఆమోద ముద్ర వేయగా.. ఏపీ ప్రభుత్వం కూడా అంగీకరిస్తూ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తూ అంగీకరిస్తే ఆధార్ ను అనుసంధానం చేస్తూ సేవలు టిటిడీ వినియోగించే అవకాశం లభిస్తుంది.

# రైతులకు మరో శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్..

**ఇటీవల రుణమాఫీ కాని రైతులకు శుభవార్త వచ్చేసింది.. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారు..తప్పులను సరిచేసినట్లు సీఎంఓ నుంచి సమాచారం**

**అర్హులైన రైతుల ఖాతాల్లో మొత్తం 18 వేల కోట్ల రూపాయలు జమ ...అయితే అర్హతలు ఉన్నా కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు**

**ఇలాంటి వారి సంఖ్య 3 లక్షల పై చిలుకు వరకు ఉందని ప్రభుత్వం అంచనా... ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు..రైతుల వివరాలు సేకరణ**

**ఆ రైతుల ఖాతాల్లో రుణమాఫీ మొత్తాన్ని ప్రభుత్వం జమ చేసే అవకాశం ఉంది... రైతు భరోసా పథకంపైనా కీలక నిర్ణయం తీసుకోనుంది తెలంగాణ ప్రభుత్వం**

**ఇటీవల రుణమాఫీ కాని రైతులకు శుభవార్త వచ్చేసింది. నవంబర్ 30వ తేదీన వారి ఖాతాల్లో డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది. వ్యవసాయ శాఖాధికారులు గత 3 నెలలుగా రైతుల వివరాలు సేకరించారని తప్పులను సరిచేసినట్లు సీఎంఓ నుంచి సమాచారం అందింది.**

ఏడాది పాలన పూర్తిచేసుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో రైతులకు మరో శుభవార్త వినిపించేందుకు తెలంగాణ సర్కారు సమాయత్తమవుతోంది. మొత్తం 3 విడతల్లో రూ.2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసింది..రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. అర్హులైన రైతుల ఖాతాల్లో మొత్తం 18 వేల కోట్ల రూపాయలు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే అర్హతలు ఉన్నా కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు. రేషన్ కార్డులు లేకపోవడం, ఆధార్, బ్యాంకు ఖాతాల్లో పేర్లు, నంబర్లు తప్పుగా ఉండటం వంటి కారణాలతో వారికి మాఫీ వర్తించలేదు. ఇలాంటి వారి సంఖ్య 3 లక్షల పై చిలుకు వరకు ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే



స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు.. అలాంటి రైతుల వివరాలు సేకరించారు. ఆ రైతుల ఖాతాల్లో రుణమాఫీ మొత్తాన్ని ప్రభుత్వం జమ చేసే అవకాశం ఉంది. ఈ నెల 30న పాలమూరులో జరిగే రైతుసభలో రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తారని చెబుతున్నాయి..ప్రభుత్వ వర్గాలు. రైతు భరోసా పథకంపైనా కీలక నిర్ణయం తీసుకోనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఏడాది రైతు భరోసా కింద ఇచ్చే 15 వేలకు బదులు..రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసే అవకాశం ఉందంటున్నాయి..ప్రభుత్వ వర్గాలు. దాంతో రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# కమ్ముకున్న పొగ మంచు



**దేవనకొండ నవంబర్ 28 సూర్య న్యూస్:** రెండు రోజులుగా పొగమంచు కమ్మేస్తోంది. దీంతో ఉదయం 8గంటలైనా రహదారులు పొగమంచుతో కప్పుకొని ఉండటంతో వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణం చేయాల్సి వస్తోంది. కర్నూలు, బళ్లారి ప్రధాన రహదారి పొగమంచుతో నిండిపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదు. ఇళ్లలోనుంచి బయటకు రావాలంటే ప్రజలు జంకుతున్నారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలపై శిక్షణ

**కొవ్వూరు నవంబర్ 28 సూర్య న్యూస్ :** మండలంలోని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు పై రాజమండ్రిలోని జిల్లా




కలెక్టర్ వద్ద బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఆర్. ఓ టి. సీతా రామమూర్తి మాట్లాడారు సమర్థవంతమైన %ఉ% సమానమైన నీటి సరఫరా, పంపిణీ వ్యవసాయ ఉత్పత్తివ్యవస్థ యొక్క వాంఛనీయ వినియోగ మెరుగుదలకు నీటి వినియోగదారుల అసోసియేషన్ ఎన్నికలు కీలక పాత్రను నిర్వహించాల్సి ఉంటుంది అని అన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు

**పాడేరు నవంబర్ 28సూర్య న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు మత్స్య రాస



విశ్వేశ్వర రాజు మరియు వైసీపీ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానీయుడు సామాజిక ఉద్యమకారుడు జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి, సీదరి మంగ్లన్నా దొరా,సర్పంచులు పోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొరా,ఎస్ట్ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూడా సురేష్ కుమార్, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు ధన్నేటి పలాసి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు,లకే రామకృష్ణ పాత్రుడు, పి ఎ సి ఎస్ మాజీ చైర్పర్సన్ లకే రమ సత్యవతి, సీనియర్ నాయకులు మంత్రాల నరేష్, మాజీ సర్పంచులు, పాంగి నాగరాజు, సిరగం దశ మూర్తి, మినుముల కన్న పాత్రుడు, పార్టీ సీనియర్ నాయకులు, కూడా సుబ్రహ్మణ్యం, భూరా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్


**కర్నూలు బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్:** రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను క్షేత్రస్థాయిలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. గురువారం



మంత్రాలయం మండలం కల్లుదేవకుంట గ్రామంలో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను గ్రామసభ ఏర్పాటు చేసి దరఖాస్తు చేసుకున్న వాటికి క్షేత్రస్థాయిలో అధికారులు మరి యు సబ్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ గ్రామ సభలో రీ సర్వే ద్వారా వచ్చిన భూ సమస్యలు భూమి కొలతల్లో హెచ్చుతగ్గులు, సర్వే నెంబర్ తప్పులు, చెక్ బందులపై అభ్యంతరాలు, జాయింట్ ఎల్పీఎంలు మొదలగు భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం రైతులు పండించిన పత్తి పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ రవి, మండల సర్వేయర్ అశోక్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**బిక్కవోలు నవంబర్28 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిక్కవోలు మండల ఎంపీపీ



బుద్ధ కన్నారావు విచ్చేశారు ఆయన ముందుగా పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, స్త్రీ పురుషుల విద్యను అభ్యసించాలని విశ్వసించిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు అనంతరం రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు మాట్లాడుతూ ఈ కాలం యువత జ్యోతిరావు పూలే లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని జ్యోతిరావు పూలే ప్రతి స్త్రీ చదువుకోవాలనే ధ్యేయంతో ముందుగా తన భార్యకు విద్య నేర్పి ఆమె ద్వారా మహిళలకు చదువు అవసరం అని తెలియజేసిన గొప్ప సంఘసంస్కర్త అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), పోతుల రవీంద్ర పాపారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుద్దాల ప్రహ్లాద్ కుమార్ కాపవరం,రైతు విభాగం అధ్యక్షుడు పోతుల రంగారెడ్డి,బి. శ్రీనివాస కుమార్, మల్లి బాబుతోటపేట గండికోట అప్పారావు, నక్క సాయిబాబు సాగర్ మొదలగువారు పాల్గొన్నారు.


## జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి. వారి సేవలు మరువలేనవి : రాయలసీమ శకుంతల

**కర్నూలు నవంబర్ 28సూర్య న్యూస్ :** రాయలసీమ మహిళా సంఘ్ నిర్వహిస్తున్న కర్నూలు నగరంలో బిర్లా గేట్ దగ్గర మరియు అశోక్ నగర్ పంప్ హౌస్ దగ్గర ఉన్న పట్టణ నిరాశ్రయ వసతి గృహంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా రాయలసీమ మహిళా సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ శకుంతల నిరాశ్రయిలతో నివాళు లర్పించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ.. జ్యోతిరావుపూలే మహిళల విద్యాభివృద్ధికి, సామాజిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలో తనకు తానే సాటి అన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ను కూడా చదివించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు తీర్చిదిద్దాడు. ఆయన చేసిన సేవలు ప్రజల్లో స్థిరస్థాయిగా ఉంటాయన్నారు. అలాగే కర్నూలు బిర్లా గేటు దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నాయకులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నాయకురాలు పలువురు నేతలు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.






## ఈనెల 30 న షూటింగ్ బాల్ జట్ల ఎంపికలు



**కర్నూలు నవంబర్ 28 సూర్య న్యూస్ :** పట్టణం లోని డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో కర్నూలు జిల్లా సీనియర్ బాలికల జిల్లా షూటింగ్ బాల్ జట్టు ఎంపిక పోటీలు ఈ నెల 30 వ తేదీన (శనివారం) నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి నాగరాజ్ తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులతో పాటు క్రీడా నైపుణ్యం కనబరచి జిల్లా జట్టుకు ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని , ఆసక్తిగల క్రీడాకారులు గురువారం ఉదయం 10:00 గంటలకు హాజరు కావచ్చునని తెలిపారు.

## జ్యోతిరావు పూలే వర్ధంతి ఘన నివాళులు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్ :** పట్టణంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విజయవాడ రోడ్డు నందు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి



నివాళులర్పించిన నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు మరియు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమా జంలోని కుల పరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్ముడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ శ్రీ జ్యోతిరావు పూలే అని, వారి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్ మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు చోడవరపు జగదీష్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వట్టేం మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ సూరిబాబు, జుబేరు బౌద్దు నాయక్ పెంటి శ్రీనివాస్ నంబూరు రవి, పెంటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆయాలకు తక్షణమే వేతనాలు చెల్లించడం-సిఐటియు

**రాయదుర్గం నవంబర్ 28 సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు బాకాయ్ పడ్డ వేతనాలను వెంటనే చెల్లించాలి, గురువారం రాయదుర్గం పట్టణంలోని ఈ



సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్నటువంటి 80 ప్రభుత్వ పాఠశాలలో 97 మంది ఆయాలుగా పనిచేస్తున్నారని వారికి గత జూలై నెల నుండి వేతనాలు బాకాయ్ పడడంతో ఆయాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, జూనియర్ కళాశాలలో పనిచేసే ఆయాలకు గత 8 నెలల నుండి వేతనాలను వెంటనే చెల్లించకపోతే ఈ కార్మికులు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకుంటారని ప్రశ్నించారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఆయాలకు బకాయి వేతనాలు తక్షణమే కార్మికులకు అందించాలని లేనిపక్షంలో పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఆయాలకు కలుపుకొని మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయాలు ఎర్రమ్మ అంజనమ్మ సుజాత శైలజ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్** మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను స్థానిక వైఎస్ఆర్సిపి మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు, గురువారం



రాయదుర్గం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే సందర్భంగా నివాళి అర్పిస్తున్న వైసిపి నాయ కులు, మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ, లాగ్రేంజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. ఆయన మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నవారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే, సేవలు మరువలేనివి ప్రజలచేత స్వచ్ఛందంగా మహాత్మా అని బిరుదు పొందిన సమన్యాయ సత్యసోధకుడ మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోరాళ్ళు శిల్ప, వార్డ్ కౌన్సిలర్ పోరాళ్ళు, గోవిందరాజు లు, శారద, శ్రీనివాసులు నజీర్, వైఎస్ఆర్సిపి నాయకులు పోరాళు ళ్ళ శివ, వైసిపి పట్టణ కన్వీనర్ ఆరవా, శివప్ప, వైసీపీ నాయకులు, రామాంజనేయులు, గంగాధర్, వైజాగ్ రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లేని నాసిరకం పనులు.. కుంగుతున్న రోడ్లు

**గుంతకల్లు నవంబర్ 28 సూర్య న్యూస్ :** గుంతకల్లు లో రోడ్లపై గుంతలు కాదు.. భారీ గొయ్యిలు పడడం సాధారణమై పోయింది. రాకపోకలు సాగించే రహదారి ఎక్కడ నోరు తెరిచి






మింగేస్తుందని గుంతకల్లు ప్రజలు వణుకుతున్నారు. గుంతకల్లు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొల్తాపురం ప్రభాకర్ కసాపురం రోడ్డుకు వెళ్ళగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్లపై గుంతలు పూడ్చడం కోరకు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఆ పనుల్లో భాగంగా ఆర్.అండ్.బి డి.ఈ మరియు తెలుగు దేశం కార్యకర్త యుగంధర్ కనిపించగా గుంతలు పూడ్చే తారుశాతం తక్కువ వేసి నాసిరకం పనులు చేస్తుండగా వారిని తారు శాతం ఎక్కువగా ఉంటే రోడ్డు కొన్ని రోజులపాటు ఉంటుందని, క్వాలిటీ మైంటైన్ చేసి గుంతలను పూడ్చండి అని వారిని అడగగా తెలుగుదేశం కార్యకర్త యుగంధర్ బినామీ కంట్రాక్టర్ ఈ రోడ్డు పోతేపోని మరలా క్రొత్త రోడ్డు వేస్తాం అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఉదయం 11 గం.లకు మా కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను మరియు పాత్రికేయ మిత్రులను వెంటబెట్టుకొని వెళ్లి చూడగా మొత్తం నాసిరకంగా పనిచేయడం చూసి ఆ సమయంలో బినామీ కాంట్రాక్టర్ మరియు ఆర్.అండ్.బి డిఈ ను కాంగ్రెస్ కార్యకర్తలు నీలదీసి నాసిరకం పనులు చేయకండి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకండి అంటూ మేము నిలదీయడం జరిగినది. అపుడు వాళ్లు సమాధానం చెప్పలేక వెనుదిరిగి వెళ్ళిపోయారు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రజాధనం దుర్వినియోగం అయిన విధానంపై కాంట్రాక్టర్ పై మరియు అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ అధికార ప్రతినిధి తగరం రామాంజినేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ బి.రామచంద్ర, జిల్లా జనరల్ సెక్రటరీ లక్ష్మినారాయణ యాదవ్, గుంతకల్లు పట్టణ మాజీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, మైనార్టీనాయకులు షేక్ మహమ్మద్ యూసుఫ్, గుంతకల్లు పట్టణ ఎస్సీ సెల్ నాయకులు దాసరి రవికుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలు

### పూలే సర్కిల్ డిజైన్ ను మార్చి కొత్త డిజైన్ తో పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**కర్నూలు నవంబర్ 28సూర్య న్యూస్** మహాత్మా జ్యోతిబా పూలే మహిళలకు మార్గ దర్శకులు అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పట్నం రాజేశ్వరి అన్నారు. కర్నూలు పట్టణం నందలి స్థానిక పూలే సర్కిల్ లో మహాత్మా జ్యోతిబా పూలే 134 వ వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం లో అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పట్నం రాజేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. పూలే సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడానికి వచ్చిన కలెక్టరు ను మహిళా ఐక్య వేదిక అధ్యక్షులు పట్నం రాజేశ్వరి కలిసి విగ్రహ ఏర్పాటులో జరిగిన లోపాలను సరిచేసి తిరిగి జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని, సర్కిల్ డిజైన్ ను మార్చాలని జిల్లా కలెక్టరు రంజిత్ భాష గారిని అడగడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టరు గారు మున్సిపల్ కమిషనర్ గారితో మాట్లాడి పూలే సర్కిల్ డిజైన్ ను మార్చే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నక్కలమిట్ట శ్రీనివాసులు, శేషఫణి, నంది విజయలక్ష్మి , కొమ్ముపాలెం శ్రీనివాసులు, రాంబాబు, పాలెం రాధ, హుస్సేన్ బీ, దేవీబాయి, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు





సూర్య

శుక్రవారం 29 నవంబర్, 2024

# పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

**:ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి



ఒక్కరు కృషి చేయాలని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా కాకాని నగర్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమ సమాజ స్థాపనకు బడుగ బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు.

### ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే

# వర్ధంతి వేడుకలు

**బుక్కరాయసముద్రం నవంబర్ 28 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు వైకాపా నాయకులు




ఘనంగా నిర్వహించారు. యస్ .సి. సెల్. కన్వీనర్. వరి కూటి కాటమయ్య రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే త్యాగాలు మరవలేని స్త్రీలకు విద్య అవసరం అన్న సత్యం గ్రహించి ముందుగా తన ఇంటి నుండే స్త్రీలకు విద్యాభ్యాసాన్ని నేర్పించేందుకు పూనుకొని వారి సతీమణి సావిత్రిబాయి పూలేతోనే ప్రారంభించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు మహిళలకు ప్రత్యేకంగా విద్య కోసం పాఠశాలను ఏర్పాటు చేయించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మడకశిర చంద్రమోహన్, పూల నారాయణస్వామి, పుసల హనుమంతు, సిపిఎం నారాయణస్వామి, బండారు రామాంజనేయులు, జెఎసి నాగేంద్ర, వెంకటాపురం నారాయణస్వామి, సాకే తికేరి ఎరినాగప్ప , సాకే నరసింహులు ,సాకే నల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

**18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోకూడదు: పోలీస్ వారి హెచ్చరిక**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్ :** సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపారస్తులు నిబంధనలను పాటించాలి అధిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై




రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వ్యాపారస్తులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు 18 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలను మీ షాపు నందు పనిలో పెట్టుకోకూడదని షాపు ముందు డ్రైనేజీకి వెలుపల మీయొక్క సామాన్లు ఉంచరాదని షాప్ ముందు ఎటువంటి న్యూ సెన్స్ జరిగిన డయల్ 100కు తెలియజేయాలి అని పోలీస్ స్టేషన్ కు తెలుపు వచ్చు అని అన్నారు. షాపు యందు ఎటువంటి ప్రభుత్వ నిషేధ వస్తువులు గాని సరుకులు గాని అమ్మ వద్దని అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని తెలిపారు. ప్రతి షాప్ ముందు తప్పనిసరి సీసీ కెమెరాలు పెట్టాలని షాపుకు సంబంధించిన నేమ్ బోర్డును రోడ్డు మీద ఉండకూడదని షాపులకు వచ్చు వాహనములు రోడ్డుమీద నిలపరాదు అలా నిలిపిన షాపు ఓనర్ పైన చర్య తీసుకుంటామనిషాపుకు వచ్చు వస్తువులను లోడింగ్ మరియు అన్లోడింగ్ వేకువ జామున దిగుమత చేసుకోవాలనిషాప్ నందు పనిచేయు కొత్త వ్యక్తుల యొక్క వివరములు మాకు తెలియజేయాలని అన్నారు నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమే చర్యలు ఉంటాయని తెలిపారు.

### ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే

# 133వ వర్ధంతి

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** జగ్గంపేట లో గల హై స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ముందుగా పూలమాలవేసి



ఘనంగా నివాళులు అర్పించిన బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూమహాత్మా జ్యోతిభా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పూలే (11/4/1827 – 28/11/1890) సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత, పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశాడు. మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించాడు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించాడు. పూలే అతని అనుచరులు అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారు. భారతదేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. పూలే 133 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు వినయపూర్వకమైన నివాళులు అర్పించారు.

# వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు నవంబర్ 28సూర్య న్యూస్:** జిల్లా లో ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం పురష్కరించుకొని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ మరియు శౌర్య మాన్ పటేల్ సబ్ కలెక్టర్, పాడేరు డివిజన్ గారి ఆద్వర్యంలో పోస్టర్ ఆవిస్కారణ నిర్వహించడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా తెలియజేశారు. పాడేరు ఆర్. టి. సి కాంప్లెక్స్ ఆవరణలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన స్టాల్ ను ఏర్పాటు చేసి బస్ ప్రయాణికులకు హెచ్.ఐ.వి మరియు ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కలిపించడం జరిగిందని తెలిపారు. తదుపరి డిసెంబర్ 1 న జరగబోయే ప్రపంచ ఎయిడ్స్ దినం ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఈ కార్యక్రమానికి జిల్లా సర్వోన్నత అధికారి మరియు జిల్లా కలెక్టర్ హాజరవుతారని అని తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినం ముఖ్య ఉద్దేశం హక్కుల మార్గాన్ని అనుసరించండి నా ఆరోగ్యం నా హక్కు అనే నినాదం ద్వారా ముందుకు వెళ్లాలని సూచించారు. తదుపరి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. జమాల్ భాషా గారు మాట్లాడుతూ హెచ్. ఐ. వి ప్రాథమికంగా రక్తం, వీర్యం, యోని స్రావాలు మరియు తల్లి పాలతో సహా కొన్ని శరీర ద్రవాల మార్పిడి ద్వారా సంక్రమిస్తుంది. అత్యంత సాధారణ ప్రసార విధానం లైంగిక సంపర్కం, ముఖ్యంగా సోకిన భాగస్వామితో అసురక్షిత సెక్స్. వ్యాధి సోకిన వ్యక్తితో సూదులు లేదా సిరంజిలను పంచుకోవడం, సోకిన వ్యక్తి నుండి రక్తమార్పిడి





లేదా అవయవ మార్పిడిని స్వీకరించడం మరియు ప్రసవ సమయంలో లేదా తల్లి పాలివ్వడంలో తల్లి నుండి బిడ్డకు సంక్రమించడం కూడా సంక్రమణకు సాధ్యమయ్యే మార్గాలని కావున హెచ్ ఐ వి ఎయిడ్స్ నివారణ కొరకు ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని కోరారు. ఈకార్యక్రమానికివిచ్చేసి నటువంటి క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్, డి.యం.డి.ఓ చిరంజీవి గారు మాట్లాడుతూ రాబోయే వరల్డ్ ఎయిడ్స్ డే, క్యాండిలైట్ మరియు అవగాహన కార్యక్రమాల్ని 15 రోజులు పాటు నిర్వహిస్తామని వివరించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం పురష్కరించుకొని జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థల ఆద్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలను బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రంగోలి ముగ్గుల పోటీలను నిర్వహించి ఈ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేశారు, ఈ ముగ్గుల పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమల్ భాషా గారు, డిగ్రీ కలశాల ప్రిన్సిపాల్ చిట్ట బ్బాయి, ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ గౌరి శంఖర్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్, డి.యం.డి.ఓ చిరంజీవి మరియు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

### మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ను ఘనంగా సత్కరించిన

# జిల్లా మైనార్టీ కమిటీ సభ్యులు

**గోరంట్ల నవంబర్ 28 సూర్య న్యూస్ :** మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా హిందూపురం పట్టణంలో జరిగిన



ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ముస్లిం మత పెద్దలు తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ కమిటీ నాయకులు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అదే విధంగా ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని,ఏ సమస్య వచ్చినా తన దృష్టి తీసుకురావాలని కమిటీ చైర్మన్ ముస్తక్ అహ్మద్ మైనార్టీ నాయకులకు తెలిపారు,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబు తోపాటు ఇతర మంత్రులు ఎంపీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలోని మండలాల వారిగా సమస్యలు తెలుసుకుని మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగు తుందన్నారు,అనంతరం ముస్లిం మైనార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భక్తర్ వలి,జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మవరం నాగుర్ హుస్సేన్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గోరంట్ల షేక్.అజ్మతుల్లా, పుట్టపర్తి మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీక్,హిందూపురం డైమండ్ బాబా,బాషా సాబ్,ముక్తి యార్ వలి అజ్మతుల్లా తో పాటు టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

### గురుకుల విద్యాలయాన్ని...

# జిన్నింగ్ మిల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** సుజాతనగర్ వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కలిగే ఇతర ఇబ్బందులను గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాత్కా లిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ





విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాతనగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం,రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు.

# రజబ్అలీ భవన్ లో పోటు ప్రసాద్ సంతాప సభ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** సుజాతనగర్ రజబ్ అలీ భవన్ లో పోటు ప్రసాద్ సంతాప సభ ఘనంగా నిర్వహించిన సుజాతనగర్ మండల సమితి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఖమ్మం జిల్లా నాయకత్వానికి వారి మరణం తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు , జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు



, భూక్య శ్రీను , బొడ్డు కేశవరావు ,లావుడ్యా గోపి , కొమరి కృష్ణ, దండు నాగేశ్వరావు , భూక్య రాజేష్ ,భూక్య రవి ,గడ్డం రాజేందర్ ,జంపాల హనుమంతరావు ,మండే నాగేశ్వరరావు,వీర్ల మల్లేష్ ,వీర్ల దుర్గాప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ని నిషేధిద్దం పర్యావరణాన్ని కపాడుదం

**గుత్తుల పుట్టు సర్పంచ్ బాబూరావు పడాల్**

**పాడేరు నవంబర్ 28సూర్య న్యూస్:** ప్లాస్టిక్ ని నిషేధిద్దం పర్యావరణాన్ని కపాడుదం అనే నినాదంతో గురువారం గుత్తులపుట్టు వారపు సంతలో గుత్తుల పుట్టు సర్పంచ్ బాబూరావు పడాల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి వారపు సంతలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక పిమ్మట ప్లాస్టిక్ వాడకలు నాపరిది సంతలో వాడకూదని, మైదన ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారస్తులు గమనించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఇది పక్కగా అమల్లోకి ఉంటుందనీ, అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని, అతిక్రమిస్తే అమ్మిన వాడిన రూ 500/– నుండి రూ 1000/– వరకు జరిమానా విధించావచ్చని ఈ విషయం ప్రజలంతా గమనించాలని కోరుతున్నామన్నారు. ప్రతి వారపు సంతలో ప్రచారంతో తోపాటు దాడులు కూడా పంచాయతీ అధికార్లు చేస్తారని అన్నారు. ఒక పంచాయతీ ప్రథమ పౌరుడిగా కూడా నేను బాధ్యత తీసుకొని నా పంచాయతీ లో ప్లాస్టిక్ కవర్లు






వాడకుండా చూస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి పాడేరు ఎం పి డి ఓ డేవిడ్ రాజ్ తో పాటు గుత్తులపుట్టు సచివాలయం సిబ్బంది, పంచాయతీ పరిదిలో వివిధ శాఖ ఉద్యోగస్తులు విధిగా హాజరైనారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డేటా ఎంట్రీ త్వరితగతిన

# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిని పూర్తి



చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు విద్యా చందన తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు తాసిల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూములు మరియు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థల గుర్తింపు తదితర అంశాలపై కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. దానికిగాను ఆసక్తిగల, ఉత్సాహవంతులైన యువతి మరియు యువకుల ను డేటా ఎంట్రీ చేయడానికి నియమించు కోవాలన్నారు. తాసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు మరియు కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగూడెం,పాల్వంచ, మణుగూరు, కరకగూడెం మరియు చర్ల మండలాల్లోడేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేయనప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లుఎంత సమయం పని చేశారు, ఎన్ని దరఖాస్తులు ఎంట్రీ చేశారు అన్న పూర్తి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.చంద్రుగొండ, ములకలపల్లి మరియు ఇల్లందు మండలలో భూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, తాసిల్దారులు తమ పరిధిలో ఏ ప్రాంతాల్లో ఎక్కువగా సెల్ ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు అందించాలని ఆదేశించారు. ఇల్లందు మండలం మామిడి గుండాలలో మరియు లక్ష్మీదేవి పల్లి రేగళ్లలో భూ సమస్యలపై తగిన నివేదికలు అందించాలని తాసిల్దారులను ఆదేశించారు. జిల్లాలో పోడు పట్టాలు మంజూరు అయ్యి పాస్ పుస్తకాలు పొందని గిరిజన రైతులను ఐటీడీఏ అధికారుల సమన్వయంతో గుర్తించి, ఆ జాబితాను జిల్లా అటవీ శాఖ అధికారి సూచనలతో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయటం ద్వారా పేద గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందని ఆ దిశగా నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఎన్ని పూర్తి అయి లబ్ధిదారులకు మంజూరు అయినప్పటికీ ధ్రువపత్రాలు జారీ చేయనవి మరియు పూర్తి అయి లబ్ధిదారుల ఎంపిక జరగని ఇళ్ల వివరాలు. ఏఏ మండలాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందుబాటులో ఉన్నవి తదితర వివరాలను నివేదికలు రూపొందించాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు అనువైన ప్రదేశాలు కొత్తగూడెం మండలంలో టేకులపల్లి లో మరియు భద్రాచలం పరిధిలో దుమ్ముగూడెం లేదా చర్ల లో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో గుర్తించి తగిన నివేదికలు అందించాలని భద్రాచలం మరియు కొత్తగూడెం ఆర్డీవో లను ఆదేశించారు. బూర్గంపాడు మండలంలో బూర్గంపాడు గ్రామంలో అంబేద్కర్ నగర్ కాలనీ వరద ప్రభావిత ప్రాంతం పునరావసం కల్పించేందుకు బూర్గంపాడు లో అనువైన ప్రదేశం గుర్తించాలని తాసిల్దారును ఆదేశించారు.

## తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి

# శాసనమండలి ఎన్నికలు

**ఉపాధ్యాయ అధ్యాపక ఓటర్లకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి విజ్ఞప్తి**


**కాకినాడ బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్ :** డిసెంబర్ 5వ తేదీన జరగబోతున్న తూర్పు - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో




ఉపాధ్యాయ, అధ్యాపక ఓటర్లందరూ తనను బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు.గురువారం సాయంత్రం కచేరి పేటలో గల యుటిఎఫ్ జిల్లా కార్యాలయమైన వి. సూర్యనారాయణరాజు టీచర్స్ హోం లో గోపిమూర్తి మీడియా తో మాట్లాడారు. తనను శాసనమండలి కి పంపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్ర లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ల వారసుడిగా నిజాయితీ గా అభ్యుదయ విలువలకు కట్టుబడి చిత్తశుద్ధి గా ప్రజాపక్షం వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రవి చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి నగేష్, అసోసియేట్ అధ్యక్షులు బి. నాగమణి, వివి రమణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి

**గుంతకల్లు నవంబర్ 28 సూర్య న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని స్థానిక బిఎస్పీ కార్యాలయంలో సంఘసంస్కర్త మహాత్మ



జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్ బైనేని శ్రీనివాసరాజు హాజరయ్యారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బైనేని శ్రీనివాస రాజు మాట్లాడుతూ.. భారతదేశపు మొట్టమొదటి సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు.విద్య లేనిదే వికాసం లేదు, వికాసం లేనిదే పురోగతి లేదు, పురోగతి లేనిదే ప్రగతి లేదు, ప్రగతి లేకనే శూద్రులు అతిశూద్రులు అధోగతి పాలయ్యారు, వీటన్నిటికీ ముఖ్య కారణం అవిద్యనే అనే నినాదంతో దళిత బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించి వారిలో చైతన్య స్ఫూర్తి కలిగించిన గొప్ప విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే మూఢ నమ్మకం మూఢవిశ్వాసం, వితంతువులకు వివాహం, స్త్రీ చదువే సమాజానికి వికాసం అని, మహిళా అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషిచేసిన సంఘసంస్కర్త అని అన్నారు. ప్రతి మనిషి సత్యాన్ని అన్వేషించాలని సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని, ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను నిర్మూలించడం కోసం "గులాంగిరి" ని రచించారని అన్నారు. పూలే ఆశయ సిద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు యం.జామిని,బైనేని లక్ష్మి నరసమ్మ, నాగవేణి,నాయకులు యం. ముద్దుక్రిష్ణ, బందే నవాజ్,సాధిక్,సీనియర్ నాయకుడు అమీర్, మెకానిక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# జి సి సి చైర్మన్ ప్రజా దర్బార్ కి విశేష స్పందన

**అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తాం : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్**

**పాడేరు నవంబర్ 28సూర్య న్యూస్:** జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర జీసీసీ చైర్మన్ క్యాంపు కార్యాలయం గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో విశేష స్పందన వచ్చింది.ప్రజా దర్బార్ సుమారుగా 45 హాజరై వివిధ సమస్యలతో కూడిన దర ఖాస్తులను అందజేశారు. ప్రజల సమస్యలతో పాటు ఉద్యోగుల సమస్యలను స్వయానా జీసీసీ చైర్మన్ తీసుకున్న అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజా దర్బార్ లో ముంచంగిపుట్టు మండలం చివ్వుకూచింత గ్రామనికి చెందిన చిరంజీవి కుమారుడి అంగవైకల్యం ఉనప్పటికి రూ 6000/- ఫించన్ వస్తుందని రూ 15000/- వచ్చేలా చూడాలని , గురుకుల విద్యాలయల్లో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ చేసి పనికి తగ్గ వేతనం చెల్లించాలని, కాశీపట్నం జీసీసీ రిటైర్డ్ ఉద్యోగి రిటైర్డ్ అయి ఇన్ని రోజులు అయిన సంబదించిన బెనిఫిట్స్ ఇంకా రాలేదని బెనిఫిట్స్ వచ్చేలా చూడాలని, అలాగే జీసీసీ డి ఆర్ డిపో





డీలర్స్ వేతనం పెంచాలని, భాష వాలంటీర్ లకు సి ఆర్ టీ గా మార్చాలని, అనేక చోట్ల డి ఆర్ డిపోలు మరమ్మత్తులు చేయాలనీ కొన్ని చోట్లా పడిపోయి ఉన్నాయని వినతి పత్రాలు అందించారని అన్నారు ఈ సమస్యలను సంబంధిత అధికారులకు వినతులు పంపించి వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకొంటామని, వినతి పత్రాలు ఇచ్చిన వారిని కూడా చెప్పమని అన్నారు.ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర. సుబ్బారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సిర్గం కాంతమ్మ, మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, టీడీపీ నాయకులు కర్జ.అచ్చిబాబు,మాంద్యగురు స్వామి,గుజ్జెలి బొంజుబాబు, త్రినాథ్ కమలాకర్,గడుతుల మురళి, సాగర్, బుక్క జగదీష్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ నుండి గురుకులం ఖాళీ పోస్టులు

# మినహాయింపు ఇవ్వాలి

**ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి**

**సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్**

**పాడేరు నవంబర్ 28సూర్య న్యూస్:** గిరిజన గురుకులం లో ఉన్న ఖాళీ పోస్టులను మెగా డిఎస్సీ నుండి మినహాయింపు ఇవ్వాలని సి.పి. ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస




డిమాండ్ చేశారు.పాడేరు ఐ.టి.డి. ఏ వద్ద గిరిజన గురుకులం విద్య సంస్థల అధ్యాపకులు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని చేరుకుని పార్టీ మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ 13 వ రోజులుగా రిలే దీక్షలు నిర్వహిస్తున్నఔట్సోర్సింగ్ టీచర్లు ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. గత 15 ఏళ్లుగా విద్యారంగంలో అన్ని శాంక్షన్ పోస్టుల్లో సీఆర్టీలు, అవుట్సోర్సింగ్'ఉపాధ్యాయుల పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వీరిని శ్రమ దోపిడీకి గురి చేస్తోందని ఆమెతీవ్రంగా ధ్వజమెత్తారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నా స్పందించ లేదన్నారు. గిరిజన గురుకులం ఖాళీ పోస్టులు భర్తీకి మెగా డిఎస్సీ లో విలీనం చేయడం తగదు అన్నారు. ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ద్వారానే పోస్టు భర్తీ చేయాలని ఆయన కోరారు.రాజ్యాంగం కల్పించినహక్కులనే అమలు పరచలేని దుస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయనిఆమె విమర్శించారు. ఉద్యోగాలు సాగించే వరకు పోరాటం కొనసాగించాలని కోరారు. సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజన్న, చిన్నారావు,దాస్ వివిధ మండలా గురుకుల ఔట్సోర్సింగ్'టీచర్లు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే

# సేవలు మరువలేనిది

**సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్**

**పామిడి నవంబర్ 28 సూర్య న్యూస్** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పామిడి పట్టణంలో కాలేజీ గేటు దగ్గర ఉన్నటువంటి జ్యోతిరావు పూలే చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ బీఎస్పీ నాయకుడు వెంకట మరియు పలు సంఘాల నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో పూణేలు జన్మించి అతడుగా వీధి కుటుంబంలో జన్మించిన జ్యోతిరావు పూలే మాత్రం పెద్ద మనసుతో ఆలోచన చేసి మన అందరి కోసం ప్రాథమిక పాఠశాలలో ప్రకాశవంతమైన విద్యార్థి కాల్ మనీ కమ్యూనిటీ చెందిన ఇద్దరు పిల్లలను నిర్దిష్ట స్థాయికి మించి చదవడం సాధారణం కాదు కానీ మూల తండ్రి తన విద్యకు పూర్తి చేయమని ఒప్పించిన తల్లి తండ్రి మాటలను లెక్క చేయక నాకు సమాజంలో నా కోసం అంటూ ఒక ప్రత్యేకత ఉండాలని ఉద్దేశంతోనే ఎన్నో అట్టడుగు కులాల సభ్యుల జ్ఞానోదయం సామాజిక దురాచార్యులు ఎదుర్కొని మాత్రమే పరిష్కరించినవాడు ఎందుకంటే ఎవరెన్ని అపోహలు పెట్టిన ఎన్ని విమర్శించిన కేవలం తనకు ఉపయోగపడే మాటలు మాత్రమే స్వీకరించి ఎవరు ఏమన్నా పట్టించుకోకుండా తన మెదడుకు పని పెట్టి పక్క మాటలను విడిచిపెట్టి మనం ఉన్నా లేకపోయినా మన కోసం మన అందరి కోసం పనిచేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన సేవలు మనమధ్యలో జ్యోతిరావు పూలే లేకపోయినా మనందరి కళ్ళు ఎదుట లేకపోయినా మన కోసం జీవిస్తున్న మనిషి జ్యోతిరావు పూలే అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఓబులేష్, నిమ్మకాయల ప్రసాద్ వాల్మీకి గోపాల్ ,కొండాపురం రాజు ,ఎదురూరు ఓబులేష్ ,బీసీ నాయకుడు ఓబులేసు ,తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంన్ని దర్శించుకున్న

# ఎమ్మెల్యే దంపతులు

**స్వాగతం పలికిన ఈవో**

**మహానంది నవంబర్ 27 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీశైలనియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, శైలజ దంపతులు పూజలు నిర్వహించారు. గురువారం






స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ఈఓ నల్ల కాలువ , శ్రీనివాస రెడ్డి,వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారికి అభిషేకార్చన పూజలను నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే దంపతులు కార్తీకదీపం వెలిగించారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అంద జేయగా, వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మలు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులుశ్రీశైలనియోజక వర్గం సమన్వయ కర్త బన్నూరు.రామలింగారెడ్డి,మహానంది మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సీతారామాపురం శ్రీనివాసరెడ్డి,మహానంది మాజీ చైర్మన్ లు సురేష్ రెడ్డి, పాణ్యం ప్రసాద్, నరాల మౌళీశ్వర రెడ్డి, కంచర్ల శివ, గడ్డం నాగపులయ్య, గంగిశెట్టి మల్లికార్జున, రామచంద్రుడు,మాజీ సర్పంచ్ రాముడు, గాజులపల్లి రవిస్వామి, మహేశ్వర రెడ్డి, కిట్టు,నందిపల్లి మహేశ్వర రెడ్డి,గని చిన్న రంగస్వామి, మారెడ్డి సుబ్రహ్మణ్యం, అనిమేల శివ, ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులను పరామర్శించుట

**కొవ్వూరు నవంబర్ 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అరికిరేవుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యనమదల శివరామకృష్ణ మరియు సుబ్రమణ్యం మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైనందున్న మరియు తాళ్ళపూడి మండలం బల్లిపాడు





గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లభని శేషగిరి రావు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన టిడిపి ప్రముఖ నాయకులు మరియు ఆం ధ్రా షుగర్స్ జె యం డి పెం డ్యాల అచ్చిబాబు , టుమెన్ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు మరియు పితృవియోగంతో బాధపడుతున్న కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ని పరామర్శించడం జరిగింది కీర్తిశేషులు భూపతిరాజు సూర్యనారాయణ రాజు పవిత్రఆత్మకు శాంతిని చేకూర్చాలని దేవుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుఈ కార్యక్రమంలోఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన...

# మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 28సూర్య న్యూస్** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బిర్లా గేట్ కూడలి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు అణగారిన వర్గాల అభ్యున్నతికి,సామాజిక అంతరాలను తొలగించేందుకు ఎంతో కృషి చేశారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించి, 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను



ప్రోత్సహించారన్నారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి అణగారిన వర్గాల ప్రజలకు సమాన హక్కులు పొందటానికి సత్య శోధక్ సమాజాన్ని పూలే స్థాపించారన్నారు.. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడైన జ్యోతిరావ్ పూలే మానవ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు.. అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి పూలే అన్నారు. జ్యోతిరావు పూలే ను స్ఫూర్తిగా తీసుకుని, వారి ఆశయాలను అనుసరించి ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బిసి సంఘం అధ్యక్షుడు నక్కల మిట్ట శ్రీనివాసులు, బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పులివెందుల మున్సిపాలిటీ
# అభివృద్ధికి సహకరిస్తాం

**ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి**



**పులివెందుల నవంబర్ 28 సూర్య న్యూస్ :** పులివెందుల స్థానిక మున్సిపల్ కార్యాలయంలోనీ కౌన్సిల హాల్లో గురువారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో తెలుగుదేశం పార్టీ శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొ న్నారు, సాధారణ కౌన్సిల్ సమావేశం అనంతరం మీడియాతో రామ్ గోపాల్ రెడ్డి, మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజ సమస్యల పై తక్షణమే స్పందించి సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కరించాలని, ఎమ్మెల్సీ సూచించారు.

## జాతీయ స్థాయి పోటీలకు
# మెర్లపాలెం విద్యార్థిని

**ఆత్రేయపురం నవంబర్ 28 సూర్య న్యూస్ :** జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు మెర్లపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని రంకిరెడ్డి కళ్యాణి రేవతి ఎంపిక అయ్యింది.



ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన 68 వ రాష్ట్ర స్థాయి అండర్17 బాలికల నెట్ బాల్ పోటీల్లో జెడ్పీ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని కళ్యాణి రేవతి ఉమ్మడి తూర్పుగోదావరి టీం తరుపున ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. డిసెంబర్ నెల 11 నుండి 15 వరకు పంజాబ్ రాష్ట్రం లుధియానా లో జరగనున్న జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ జట్టుకు కళ్యాణి రేవతి ప్రాతినిధ్యం వహించనున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. శ్రీహరి , ఫిజికల్ డైరెక్టర్ ఎస్. శ్రీకాంత్ తెలిపారు .రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభతో జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన కళ్యాణి రేవతిని గ్రామ సర్పంచ్ మెర్ల రాము, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ నాగరాజు పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## అపార్ ఆధార్ నమోదు క్యాంపును ఏర్పాటు



**కొవ్వూరు నవంబర్ 28 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలం లో ఉన్న చిడిపి గ్రామంలో గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా ఎంపీయుపి స్కూల్ ఆవరణలో అపార్ ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు ఆధార్ లో ఫోన్ నెంబర్ ని లింకు చేయించుకుని మరియు ఆధార్ లో ఉన్న తప్పులను సరి చేయించుకున్నారు ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంచుమించు 25 నుంచి 30 వరకు ఆధార్ కార్డులను అప్డేట్ చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ మరియు గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు .

## శ్రీ మఠం హుండీ ఆదాయం 3,92, 58,940





**మంత్రాలయం నవంబర్ 28 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయం 3,92,58,940, వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ వెంకటేష్ జోషి తెలిపారు. ముందుగా నవంబర్ నెల 31 రోజుల హుండి లెక్కింపు ను రెండు రోజుల పాటు నిర్వహించామని తెలిపారు. భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కరెన్సీ 3,83,93,760, నాణెములు 8,65,180 బంగారం (174 గ్రాములు500 మిల్లీ గ్రాముల), వెండి 1270 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులు ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి, సిబ్బంది, సేవా కర్తలు ద్వారా నిర్వహించారు.

## టీటీప మెమో ఉత్తర్వులు ఇప్పించడం విశ్రాంతిఉద్యోగులకు
# ఎంతో ఉరట నిచ్చింది

**దేవరపల్లి నవంబర్29సూర్య న్యూస్** కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ (సి వి పి) రికవరీ 135 నెలలకు పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని



ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు పేర్కొన్నారు. దేవరపల్లి విశ్రాంత ఉద్యోగులు భవనంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్న మెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ నిర్ణయం మేరకు తూర్పుగోదావరి జిల్లా నుండి 90 మంది రాష్ట్రం మొత్తం నుంచి 2000 మంది విశ్రాంత ఉద్యోగులు తమ కమ్యూటేకేషన్ రికవరీని 135 నెలలకు పరిమితం చేయాలని రాష్ట్ర హైకోర్టులో కేసు దాకలు చేయడం జరిగింది. హైకోర్టు విశ్రాంత ఉద్యోగుల వాదనలు విన్న తర్వాత రికవరీని 135 నెలలు పూర్తి అయిన తర్వాత నిలుపుదల చేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వులు ఆధారంగా రికవరీని 135 నెలలు పూర్తయిన వారికి నిలుపుదల చేయమని రాష్ట్ర ప్రభుత్వం డిటిఏ వారిద్వారా మెమో ఉత్తర్వులు ఇప్పించడం విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పళ్ళ సత్యనారాయణ మూర్తి కోశాధికారి దాసరి సాయిబాబా జిల్లా ఉపాధ్యక్షులు పప్పు వెంకట రామారావు ఈదుపుగంటి నాగేశ్వరరావు గద్దె కృష్ణ రావు ఎలమాటి సత్యనారాయణ పాల్గొని హర్ష%శీ% వ్యక్తం చేశారు. మన సీనియర్ లాయర్ గంగమ్మ నాయుడు మన వాదనలు వినిపించి మధ్యంతర ఉత్తర్వులు ఇప్పించినందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ధన్యవాదములు తెలియజేసింది.

## రాష్ట్రంలోనే ప్రప్రథమంగా పదవ తరగతి
# విద్యార్థుల బోధనకు వర్చువల్ క్లాస్ రూం ఏర్పాటు

**జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, నవంబర్ 28 సూర్య న్యూస్ :** రాష్ట్రంలోనే ప్రప్రథ మంగా వర్చువల్ క్లాస్ రూం ద్వారా జిల్లాలోని పదవ తరగతి



విద్యార్థులకు బోధనా తరగతులు ప్రారంభం కానున్నాయి. గురువారం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్చువల్ క్లాస్ రూం ట్రయల్ రన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పరిశీలించారు..ఈ సంద ర్భంగా అబ్దుల్ కలాం పాఠశాల, ఇందిరా గాంధీ మెమోరియ ల్ పాఠశాల ల విద్యార్థులతో కలెక్టర్ సంభాషించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్చువల్ విధానం ద్వారా పాఠశాలలలోని 10 వ తరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందించబోతున్నా మన్నారు. అధునాతన సాంకేతిక పరికరాలతో జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఒక స్టూడియోను ఏర్పాటు చేశామని తెలిపారు..జిల్లాలోని 352 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బోధన అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు..ఇప్పటికే




119 పాఠశాలలకు బోధన అందించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు..త్వరలో అన్ని పాఠశాలలకు కనెక్ట్ అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. వివిధ సబ్జెక్టులకు సంబంధించిన 42 మంది అనుభవజ్ఞులైన టీచర్లు వర్చువల్ విధానం ద్వారా బోధన అందించేందుకు ముందుకు వచ్చారని కలెక్టర్ తెలిపారు..విద్యార్థులు టీచర్లతో ఇంటరాక్ట్ అయ్యే సౌకర్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.. స్టూడియో ద్వారా పాఠశాలలకు ప్రత్యక్ష ప్రసారం చేసేటప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా పిల్లలకు స్పష్టంగా కనిపించేలా ఇంటర్నెట్ కనెక్షన్ వేగాన్ని పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**డిసెంబర్ 7 వ తేదీన మెగా పేరెంట్స్ మీటింగ్ ను పండుగలా జరపాలి: జిల్లా కలెక్టర్**




జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ డిసెంబర్ 7 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఒక పండుగలా జరపాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. విద్యార్థుల ప్రగతి తెలుసుకోడానికి ఈ కార్యక్రమం ద్వారా వీలు కలుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. డిసెంబర్ 7వ తారీఖున జరగబోయే మెగా పేరెంట్స్ డే కు సంబంధించిన పాటలను రికార్డ్ చేస్తున్న రికార్డు రూమును కలెక్టర్ సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. శ్యామ్యూల్ పాల్, ఇతర విద్యాశాఖ అధికారులు ఉన్నారు.

## సామాజిక ఉద్యమకారుడు
# జ్యోతిరావు పూలే

**ఎంఈఓ శ్రీనివాసరావు**

**గోపాలపురం నవంబర్ 28 సూర్య న్యూస్:** మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారుడు అని మండల విద్యాశాఖ అధికారి జి



.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల మండల పరిషత్ ప్రాథమిక ప్రత్యేక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు ఇస్సా పూరి కృష్ణయ్య, అధ్యక్షతన"శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే" వర్ధంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష,అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు,మహిళలకు విద్యా అవకాశము కల్పించిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక ఉద్యమకారుడు, మహనీయుడు, జ్యోతిరావు పూలే అని అన్నారు. ప్రస్తుత కాలంలో నేటి యువత పూలే ని ఆదర్శంగా తీసుకోవాలని, మహిళలు ఉన్నతమైన చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2. ఏ. మహేశ్వర రావు, డి ఆర్ జి. సుబ్రహ్మణం, డి ఆర్ జి ఫణి కుమార్ శర్మ,గుబ్బా శ్రీనివాస్, తిగిరిపల్లి చిన్నదోసయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అబ్బులు, సిఆర్పి కొయ్య. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన వారిని ఆదుకోవడం
# ప్రతి ఒక్కరి బాధ్యత

**రెడ్ కాన్వెంట్ పూర్వపు విద్యార్థి 110 మందికి కళ్ళజోళ్ళు, బట్టలు పంపిణీ**

**కాకినాడ బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్** కాకినాడ లయన్స్ క్లబ్ హాలులో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం ఎంపిక చేసిన 110



మందికి కళ్ళజోళ్ళు, బట్టలను రెడ్ కాన్వెంట్ పూర్వపు విద్యార్థి , ముఖ్య అతిథి డి. జగన్నాథ రావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అద్యక్షుడు డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లా డుతూ అవసరమైన వారిని ఆదుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని భావిస్తూ రెడ్ కాన్వెంట్ పూర్వపు విద్యార్థులు ప్రతీ ఏడాది వెయ్యి మందికి పైగా కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తున్నామని అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాడిన మంచి బట్టలు సేకరించి అవసరమైన వారికి అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివి రామ్ చరణ్, రెడ్నం రమణమూర్తి పాల్గొన్నారు.

## భవానీ దీక్షా విరమణ క్యూ లైన్
# పనులు ప్రారంభం

**విజయవాడ నవంబర్ 28 సూర్య న్యూస్** విజయవాడ ఇంద్రకీలాద్రి పై డిసెంబర్ 21 నుండి 25 వరకు జరగబోవు భవానీ దీక్షా విరమణలు పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో విచ్చేయు




భవానీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయుటలో భాగముగా గురువారం కేనాల్ రోడ్ వద్ద ఉన్న వినాయక స్వామి వారి దేవస్థానం వద్ద ఆలయ ఈవో కె ఎస్ రామరావు సమక్షంలో వైదిక సిబ్బంది అమ్మవారికి పూజలు నిర్వహించి, వినాయక స్వామి వారి గుడి నుండి క్యూ లైన్ పనులు ప్రారంభించడం జరిగినది.అనంతరం ఘాట్ రోడ్ ఓం టర్నింగ్ వద్ద నుండి కూడా పూజలు నిర్వహించి, క్యూ లైన్ పనులు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటుగా ఈఈ టి.వైకుంఠ రావు , డిప్యూటీ ఈ ఈ లు, ఏ ఈ ఈ లు, వైదిక సిబ్బంది మరియు ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద పడక తల్లి, బిడ్డల ఆరోగ్య/ సంరక్షణ కేంద్రాలను
# ఏర్పాటు చేయాలి

**ఎంపి కేశినేని శివనాథ (చిన్ని)**

**విజయవాడ నవంబర్ 28 సూర్య న్యూస్** విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనంగా పది పడకల తల్లి, బిడ్డల ఆరోగ్య/ సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం




ఉంది.పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు , శిశువులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన వైద్య సిబ్బంది, ఇతర మౌళిక సౌకర్యాల పెంపు, వాటికి కావాల్సిన నిధులను నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా మంజూరు చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ గురువారం లోక్ సభలో రూల్ 377 కింద ఈ అంశం లేవనెత్తారు.నవంబర్ 5వ తేదీ ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన దిశ సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ తో జరిపిన సమీక్షాలో ఈ విషయాలు గుర్తించినట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ లో గల ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిధిలో మొత్తం జనాభా సంఖ్య 11,35,129 వుండగా, ఇందులో గర్భిణీ స్త్రీల సంఖ్య 17,624, శిశువుల నమోదు 15,247గా ఉంది. ఈ ఆసుపత్రుల్లో ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు సురక్షితంగా, సమర్థవంతంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. విజవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు వంద శాతం మెరుగైన సేవలను అందించడానికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఈ అంశాన్ని త్వరితగతిన ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.


## సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా...
# సజావుగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టండి

**జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్**

**కర్నూలు నవంబర్ 28 సూర్య న్యూస్ :** సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఎటువంటి లోటు పాట్లు లేకుండా పటిష్ఠంగా సజావుగా విధంగా చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్ లను ఆదేశిం చారు. గురువారం విజయవాడ కార్యాలయం నుండి సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ అంశం పై జిల్లా కలెక్టర్ లతో జలవనరుల శాఖ స్పెషల్ సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ సిఎస్ సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లకు దిశా నిర్దేశం చేశారు... సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వ హణ పై డివిజన్ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలని, సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చే యాలని స్పెషల్ సిఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సాగు నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పక ద్భందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి డిసెంబర్ 5వ తేదిన నోటిఫికేషన్ ఇవ్వడం



జరుగుతుందన్నారు. డిసెంబర్ 8వ తేదిన ప్రాదేశిక నియోజకవర్గం (territorial constituency), వాటర్ యూజర్స్ అసోసియేషన్ కు ఎన్నికలు ఉంటాయని, డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు 11వ తేదీన ఎన్నికలు, ప్రాజెక్ట్స్ కమిటీలకు 14వ తేదీన ఎన్నికలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.. ఎన్నికల నిర్వహణకు అధికారుల నియామకం పూర్తి చేశామన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా ఎన్నికలు



నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

## LLC పిడి కాలువ నూతన అధ్యక్షులుగా
# కల్లపారి రంగముని, చిట్యాల మునియప్ప

**గోనెగండ్ల నవంబర్ 28 సూర్య న్యూస్** ఎల్ ఎల్ సి పిడి కాలువ నూతన అధ్యక్షుడిగా కల్లబారి రంగమ్మని చిట్యాల మున్నప్ప పేరును ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ



నాగేశ్వర్రెడ్డి ఆశీస్సులతో, పీడీ కాలువ అధ్యక్షుడిగా రంగముని చిట్యాల మునెప్ప ఎన్నికైనట్లు మండల కన్వీనర్ నజీర్ తెలిపారు. సాగునీరు రావాలంటే టిడిపి తోనే సాధ్యమన్నారు డిసెంబర్ 8న జరిగే నీటి సంఘాల ఎన్నికలకు అధ్యక్షులు సిద్ధం చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. రైతులకు ప్రజలకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని రైతులందరికీ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ నమోదును పరిశీలించిన ఏవో రమేష్

**పులివెందుల/లింగాల నవంబర్ 28సూర్య న్యూస్** పులివెందుల నియోజకవర్గ లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలో గురువారం జరుగుతున్న ఈక్రాప్ నమోదు



కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ఏవో రమేష్ మాట్లాడుతూ, రబ్బీ సీజన్లో పంటలు సాగు చేసిన ప్రతి రైతు కూడా ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్ చేసుకోవడం వల్ల రైతులకు పంట బీమా, పంట నష్టపరిహారం వడ్డీ లేని పంట రుణాలు తదితర పథకాలన్నీ కూడా ఈక్రాప్ నమోదు ఆధారంగానే రైతులకు పథకాలు వర్తిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు...
# ఎమ్మెల్యే తాతయ్య నివాళులు

**జగ్గయ్యపేట నవంబర్28 సూర్యన్యూస్** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో కమలహాలు సెంటర్లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే



విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపు మాపడానికి, మహిళల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని ధారపోసిన మహా మనిషి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కొతారు సత్యనారాయణ ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరికంటి వెంకట్, కారం శ్రీను, నాయిని రజిని,పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, కళ్యాణం మురళి,శీతల శ్రీను, పల్లెబోయిన నాగరాజు, కావేటి కోటి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బస్సు సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట నవంబర్28 సూర్యన్యూస్** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి నూతన సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను గురువారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. జగ్గయ్య పేట నుండి బెంగళూరు, జగ్గయ్యపేట నుండి అరుణాచలం సూపర్ లగ్జరీ సర్వీసుల్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు
# హాట్ బాక్స్ లు పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్


**దుత్తలూరు నవంబర్ 28సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలో మహిమ




వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ జాషువా డానియల్ సూచనలు మేరకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు హాట్ బాక్సులు పంపిణీ చేయడం జరిగిందని, ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు . అనంతరం ఎడ్వర్డ్ మాట్లాడుతూ,చిన్న వయసు నుంచి విద్యార్థులు చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, నేటి బాలలే రేపటి పౌరులు అని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా
# ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదానం

**కావలి నవంబర్ 28 సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి పట్టణంలోని ప్రభుత్వ



ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని బ్లడ్ వారియర్స్ టీం సహకారంతో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు, గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు,ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు ప్రారంభించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్లడ్ వారియర్స్ టీం సభ్యులైన వి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్, రహీం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి వ్యవస్థాపకులు ఖాదర్ బి, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సోమిశెట్టి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, హాస్పిటల్ సూపరింటెంట్ పద్మావతి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయవాణి, జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జి అలహరి సుధాకర్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు చవల రామకృష్ణ, బొప్పా విఠల్ సాయి, రూరల్ ఎస్సై బాజీ బాబు, జనసేన జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండా రెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసే వారిని అభినందించారు. మొదట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే భారత దేశానికి అందించిన...
# సేవలు చిరస్మరణీయం :వెలంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ నవంబర్ 28 సూర్య న్యూస్ :** స్థానిక విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్, చర్చ్ సెంటర్, విఎంసి ఫంక్షన్ హాల్ రోడ్ నందు గల మహాత్మా జ్యోతిరావు పూలే గారి విగ్రహం వద్ద భవానీపురం బిసి వెల్ఫేర్ అసోసియేషన్ వారి గౌరవ అధ్యక్షులు బెవరనాగేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్, పిఎసి మెంబర్ వెలంపల్లి శ్రీనివాసరావు మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి అయన భారత దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు, అయన ఈ దేశానికీ అందించిన సేవలు అందరు గుర్తుపెట్టుకొని అయన మార్గంలో అందరు నడవాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆలోచనలను అమలుపరిచిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన సమయంలో మేనిఫెస్టోలోని అన్ని పథకాలను అమలు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మహిళలను, విద్యార్థులను, యువతను అన్ని రంగాల వారిని సూపర్ సిక్స్ హామీలు పేరుతొ మోసం చేసిందని విద్యార్థులకు 15 వేలు ఇస్తామని, మహిళలకు చేయూతగా 18 వేలని, నిరుద్యోగ భృతి కింద 3 వేలు ఇస్తామని ప్రతిఒక్కరిని మోసం చేసి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమ్మఒడి పథకం ప్రతి సంవత్సరం మే నెలలో అమలు పరిచి కుటుంబంలో ఒక విద్యార్థికి అమ్మఒడి ఇచ్చామని కానీ ఎన్నికల సమయంలో కూటమి పార్టీ తాము గెలిస్తే కుటుంబంలో ప్రతి ఒక్కరికి అమ్మవొడి పథకం ఇస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు అమ్మఒడి పథకాన్ని అమలు చేయలేదన్నారు అదేవిధంగా రైతు భరోసా పథకం కింద జగన్ మోహన్ రెడ్డి పదమూడున్నర వేల రూపాయలు రైతులకు ఇచ్చేవాళ్ళని కానీ కూటమి పార్టీ లు 20 వేలు ఇస్తామని రైతులను మోసం




చేసారని కనీసం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పదమూడున్నర వేలు కూడా ఇవ్వలేదన్నారు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మాటలకే కూటమి ప్రభుత్వం అంకితమైందన్నారు. కేవలం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అణగదొక్కడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వంలో ఉన్న కూటమి పార్టీలు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తే వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అణగదొక్కాలని, భయభ్రాంతులకు గురి చేయాలనీ ఎప్పుడో పాత కేసులను బయటకు తీసుకొచ్చి ఇష్టం వచ్చినట్లు అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఎంతో దుర్మార్గంగా ఈ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని చాల బాధాకరమని అన్నారు. ఎవరైనా అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు మంచి చేయాలి గత ప్రభుత్వం కంటే ప్రజలకు మేలు చేయాలని ప్రయత్నం చేయాలనీ అన్నారు కానీ నేడు కూటమి ప్రభుత్వం మేలు చేయకపోగా ప్రశ్నించిన ప్రతి ఒక్క వ్యక్తిని అరెస్ట్ చేయడం కూటమి ప్రభుత్వానికి ఆనవాయితీగా జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రశ్నించడానికి పార్టీ స్థాపించానన్నారు ఎప్పుడు అయన ప్రశ్నించడమేనా డిప్యూటీ సియం గా ఉండి ఇతరుల ప్రశ్నలకు సమాధానం చెప్పర అన్ని విమర్శించారు. ఢిల్లీకి చక్కర్లు కొడుతూ ఢిల్లీలో కూర్చొని ఈ ఆరు నెలలో రాష్టానికి ఏమి చేసారో చెప్పాలన్నారు. ప్రతి రోజు చిన్న పిల్లల మీద అత్యాచారాలు అఘాయత్యాలు జరుగుతున్నాయన్నారు, సుమారు వందకు పైబడి మహిళల పైన వయసుతో సంబంధంలేకుండా అత్యాచారాలు, అఘాయత్యాలు, చంపేయడం వంటివి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగాయన్నారు. ఈ రాష్ట్రానికి హోమ్ మంత్రిగా మహిళా ఉన్నారని కానీ మహిళా హోమ్ మంత్రి కూడా ప్రెస్ మీట్ లకే పరిమితమ య్యారన్నారు. కేవలం ప్రతిపక్షాలను తిట్టడంలోనే నిమగ్నమయ్యారన్నారు. ఇన్ని అత్యాచారాలు జరుగుతుంటే ఏమి చర్యలు తీసుకున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. మహిళలు ఇంటి నుంచి బయటకు వెళ్తే తిరిగి ఇంటికి వచ్చే దాక భయపడాల్సిన పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో కనపడుతుందన్నారు. దయచేసి ఆంధ్ర రాష్ట్రంలో లా అండ్ ఆడర్ ని సరైన పద్ధతిలో అమలు చేయాలనీ కేవలం వైయస్ ఆర్ సిపి శ్రేణులను అరెస్ట్ చేయడానికే పోలీసులు పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించిపోయాయన్నారు. భారత దేశంలోనే అధికారంలోకి వచ్చిన ఆరు నెలలలో ఇంత చెడ్డ పేరు తెచ్చుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి కార్పొరేటర్లు బాపతి కోటిరెడ్డి యరడ్ల ఆంజనేయరెడ్డి ఇర్ఫాన్ , పడిగపాటి చైతన్య రెడ్డి , శిరంశెట్టి పూర్ణ నాయకులు షేక్ హయత్ బంక విజయ , కర్నాటి రాంబాబు , భట్టిపాటి శివ , గోలగాని శ్రీనివాసరావు మజ్జి శ్రీనివాసరావు, కొరగంజి భాను , బత్తుల పాండు , బుధాల శ్రీను , ఉండేల శ్రీనివాస రెడ్డి , సరగడ్డ శంకర్ రెడ్డి , హబీబుల్లా , మద్దెల రామ కృష్ణ , యశోధర మస్తాన్, కేసరి రాజశేఖర్ రెడ్డి , కరీం , కేసరి సుబ్బారెడ్డి చిన్నోడు, పెద్ది సాయి, శంకబత్తుల అశోక్ , టి గురుమూర్తి రెడ్డి , విశ్వనాధ రవి , కర్రీ గౌరీ , గురునాయుడు కామల్ల జోజి , దుద్దుకూరి శివ , తాడిశెట్టి చిన్న బాబురెడ్డి బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కామేశ్వరి అమ్మవారికి...
# బంగారు పూత కిరీటం బహుకరణ

**మహానంది నవంబర్ 27 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ దేవిఅమ్మవారికి బంగారు పూత కిరీటాన్ని భక్తుడు విరాళంగా అందజేశారు. కర్నూలు జిల్లా





ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన భరత్ కుమార్ రెడ్డి, అనిత ,దంపతులు అమ్మవారి పై భక్తితో రూ. 2.25 లక్షల బంగారు పూత గల కిరీటాన్ని గురువారం శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి,శైలజ దంపతుల చేతుల మీదుగా మహానంది దేవస్థానం ఈ,ఓ నల్లగాలువ, శ్రీనివాస రెడ్డి కి అప్పగించారు. ఈసందర్భంగా దాతలను సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వారివెంట వేదపండితులు రవిశంకర్ అవధాని,ఏ ఈఓ మధు, కొమ్మెద్ది సుబ్బయ్య, మణికంఠ శర్మ,తదితరులు ఉన్నారు.

# మూడేళ్ళ బాలుని పై కుక్క దాడి

**జగ్గయ్యపేట నవంబర్28 సూర్యన్యూస్ :**నియోజక వర్గంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో మూడేళ్ళ బాలునిపై గురువారం వీధి కుక్కదాడి చేసి గాయపరిచింది..గతంలో ఇదే



గ్రామంలో కుక్కల దాడిలో ఐదేళ్ల బాలుడు మృతి సంఘటన మరువక ముందే మళ్లీ కుక్క దాడి చేసి బాలుని గాయపరిచింది. పెనుగంచిప్రోలు తుఫాన్ కాలనీ కి చెందిన జుజ్జూరు ఆర్య భూషణ్ (3)ఇంట్లో నుంచి బయటకు వచ్చి రోడ్డుపై ఆడుకుంటుం డగా కుక్క వచ్చి కరిచింది. వెంటనే తల్లిదండ్రులు స్థానిక పిహెచ్సి కి తీసుకెళ్లి వైద్యం చేయించారు.

## యూపీ లోని మసీదు సర్వే కాల్పుల్లో మరణించిన
# ముస్లిం యువకులకు ప్రభుత్వం ఆదుకోవాలి
### ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ జేపీసీ

**కర్నూలు బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సంబల్ పట్టణంలో ముస్లింల మసీదు సర్వే సందర్భంగా జరిగిన పోలీసుల కాల్పుల్లో 5 మంది అభాగ్య ముస్లింలు తమ ప్రాణాలను పోగొట్టుకు న్నారని వారికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదోని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు గురువారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ






సందర్భంగా ముస్లిం జేఏసీ నాయకులు నూరహమ్మద్, ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌస్ ఖాన్, ఎస్ డి పి ఐ పట్టణ అధ్యక్షులు ఎంఐఎం జునేద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షులు నూర్ మొహమ్మద్, సద్దాం తదితరులు మాట్లాడుతూ యూపీలో పోలీసుల కాల్పులలో మరణించిన ఐదు మంది యువకుల కుటుంబాలకు 50 లక్షల రూపాయల పరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలని విచక్షణారహితంగా కాల్పులకు పాల్పడిన పోలీసులపై క్రిమినల్ కేసు నమోదు చేసి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా 1991 ప్రార్ధనా స్థలాల చట్టం కింద 1947కు పూర్వం ఉన్న గుడి, మసీదు, ఇతర ప్రార్ధన స్థలాల జోలికి వెళ్ళరాదుని కింది కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలను జారీ చేయాలని కోరారు. గత 11 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ వైఫల్యాలను తన మిత్రుల దోపిడీ నుంచి ప్రజలను దృష్టి మరల్చటానికి మత కలహాలను సృష్టిస్తుందని ఇలా చేయటం రాజ్యాంగ విరుద్ధమని అలాగే రాజ్యాంగ చట్టాన్ని కూడా ఉల్లంఘన చేసినట్లని పేర్కొంది. అలాగే రాబోయే రోజుల్లో ప్రజలు కుల మతాలకతీతంగా రాజ్యాంగ రక్షణకు చట్టబద్ధమైన పాలన రక్షణకు నడుము బిగించాలని ఇందుకు యువకులంతా కులమతాలకతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు మానవ హక్కుల సంఘం నాయకులు జిక్రియ మరియు సమన్వయకర్తలు ఖాదర్ బాషా తదితర ముస్లిం యువత పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో...
# ఆరోగ్య ప్రదాత శ్రీ ధన్వంతరి అభిషేకాలు హెూమాలు

**గుంతకల్లు నవంబర్ 28 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ధన్వంతరి జయంతి పురస్కరించుకుని భాగవతం లో శ్రీ మహావిష్ణువు 21వ అవతారం ఆరోగ్య ప్రదాత అయినటువంటి ధన్వంతరి హెూమం విశిష్టత విశేషాలు తెలియజేస్తూ.... శ్రీ ధన్వంతరి హెూమం ప్రజలు భక్తులు అందరూ అష్ట ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండాలని ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ పవిత్రమైన మహెూత్తర ధన్వంతరి హెూమం ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి చేతుల పూజలు హెూమం చేయడం జరిగినది. అనంతరం నందకిషోర్ స్వామి మాట్లాడుతూ దేవస్థానంలో శ్రీ ధన్వంతరి ఉపాలయం ఉండటం స్వామివారి నవ కలశ అభిషేకాలు హెూమాలు చేయడం పట్టణ పల్లె వాసులందరూ హెూమం చేయడం వలన అందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉంటారని ప్రతినిత్యం ధన్వంతరి ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఎంతో డబ్బు వెచ్చించి మానసికంగా ఎంతో శ్రమిస్తూ దేవాలయం నిర్మించి విశేష పూజలు నిర్వహిస్తూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణాలు హెూమాలు విశేషా విశిష్టత పవిత్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్న తలారి శకుంతలమ్మ పరశురాముడు పుణ్య దంపతుల జన్మ ధన్యమని అన్నారు. చెన్న కేశవ స్వామి మాట్లాడుతూ ఈ ఆలయంలో ఉన్న దేవుళ్ళ ఉపాలయాలు మన రాయలసీమలోని ఎక్కడలేని ఏకశిలా విగ్రహాలు అయినటువంటి ప్రసన్నాంజనేయ స్వామి గరుడ స్వామి పరశురాం స్వామి 27 నక్షత్రాల సమేతంగా



బంగారు బల్లి వెండి బల్లి 12 రాశులు సకల దేవతల స్వరూపికామధేను ఆవు దూడ తులసి బృందావనం పవిత్ర పుణ్య బావి చాలా ప్రసిద్ధంగా ఉండడం ముక్కోటి వైకుంఠ ఏకాదశి రోజున దేవాను దేవతలు ఉత్తర ద్వారం దర్శించిన అనంతరం భక్తులకు (మోక్షత్వారం) గడప దర్శనం ఉంటుంది. 16.12.2024 నుండి ధనుర్మాసం 14.1.2025 సంక్రాంతి వరకు విశేష విశిష్టత పూజలు జరుగుచు 10.1.2025 ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా వైభవంగా భక్తులలకు దేవస్థానముకే ఉత్తర ద్వారం ఉండడం వైకుంఠ ఏకాదశి మహా పవిత్రంగా పెద్ద ఎత్తున దేవస్థానం నందు జరుగును. కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. తలారి పరశు రాముడు మాట్లా డుతూ అందరూ బాగుండాలని అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కళ్యాణాలు, హెూమాలు ప్రతినిత్యం దేవస్థానం నందు జరుగుచున్నవి ఎవరైనా వివాహాలు చేసుకో



వాలనుకుంటే దేవాలయంలో సంప్రదిస్తే తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు చేసుకొనుటకు వీలు కలిగించడం జరుగుతుంది. అలాగే సత్యనారాయణ స్వామి వ్రతాలు లక్ష్మీనారాయణ స్వామి వ్రతాలు శాంతి కళ్యాణం హెూమాలు యాగాలు చేసుకొనుటకు అవకాశం కల్పించడం జరిగింది.

అందరూ సద్విని యోగం చేసుకోవాలని తలారి పరుశురాముడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వప్న, నర్సింహం ,డాక్టర్ రమాదేవి, ఆర్టీసీ మురారి ,శంకరప్ప ,లక్ష్మి, శివరత్న, సుకన్య, సువర్ణ, రామ్ చరణ్, తేజ, సౌమ్య ఆలయ ట్రస్ట్ కమిటీ అన్న ప్రసాద వితరణ కమిటీ భక్తులు పాల్గొనడం జరిగింది.

సూర్య
శుక్రవారం 29 నవంబర్, 2024

### గ్రామ సర్పంచ్ డబ్బు సుగుణమ్మ ఆధ్వర్యంలో
# సిమెంట్ రోడ్డు శంకుస్థాపన

**దగదర్తి నవంబర్ 28 సూర్య న్యూస్** కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి



సూచనల మేరకు దగదర్తి మండలం తిరివీధిపాడు గ్రామ పంచాయతీలోని గ్రామ సర్పంచ్ డబ్బు సుగుణమ్మ ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతురావు ప్రధానకార్యదర్శి చేజర్ల ఇబ్రిన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నలగట్ల సుబ్బారావు మాలకొండయ్య . డబ్బు రమణయ్య హాజరత్తయ్య, దొరబాబు, అన్నం మల్లికార్జున, మాల్యాద్రి, వెంకయ్య, భాస్కర్, మస్తాన్, నరసయ్య, సుధాకర్ హాజరత్ రెడ్డి, మహేంద్ర, ప్రభాకర్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

### పూలే వర్ధంతి నివాళులు అర్పించిన
# ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం నవంబర్ 28సూర్య న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని వాడపాలెం గ్రామంలోని కార్యాలయం వద్ద పూలే చిత్ర పటానికి



కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళో ద్ధరణకు పూలే ఎనలేని కృషి చేశారని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన పూలే జీవితం అందరికీ ఆదర్శమని సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,తృమా బాబు,ముత్యాల బాబ్జి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు,కడలి భీమేశ్వరరావు, దాసరి సత్యనారాయణ,పెరుమాళ అన్నవరం, యెలిశెట్టి ప్రభాకర్, అంబటి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెంలో సభ్యత కార్యక్రమం


**కొడవలూరు నవంబర్ 28 సూర్య న్యూస్** మండలం లోని రాజుపాలెం గ్రామంలోరాష్ట్ర తెలుగుదేశం పిలుపుమేరకు కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



ఆదేశానుసారం నార్త్ రాజుపాలెం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వం తీసుకున్న వ్యక్తి వంద రూపాయలు కడితే వారిని తెలుగుదేశం పార్టీలో చేర్చుకొని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయలు. ప్రభుత్వం వెంటనే వారికి కుటుంబానికి అందజేస్తుంది. సభ్యత్వం తీసుకుంటే ప్రభుత్వ పథకాలన్నిటికీ వారు అర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయచైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాటూరు రమేష్, మళ్లీ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా అభయ ఆంజనేయ స్వామి
# విగ్రహా ప్రతిష్ఠ


**వేముల నవంబర్ 28సూర్య న్యూస్** మండలంలోని స్థానిక గొందిపల్లె గ్రామపంచాయతీ లోని చిన్న గొందిపల్లె లో నూతనంగా నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి విగ్రహ



ప్రతిష్ఠ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పుజారులు గడియారం కిరణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు భాగంగా గణపతి పూజ, స్వస్తి వాచనం, పంచగా వ్యప్రాసనం, మేళన, ఆచార్యది రూత్విక్ గరణం, వాన కుల స్థాపన, వన గ్రహ, వాస్తు మండల ఆరాధన, యంత్రానికి ఏకవార రుద్రాభిషేకం, నవగ్రహ మూలమంత్ర హెూమము తదుపరి పూజలను విగ్రహ గర్తన్యాసం యంత్ర ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, తెదేపా పులివెందుల ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, జెడ్పిటిసి కోగోటం వెంకట భయపు రెడ్డి, ఎక్స్ పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి, గొందిపల్లె సర్పంచ్ నారాయణమ్మ , సింగల్ విండో ఈశ్వరయ్య , పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ,ఎస్సై ప్రవీణ్ కుమార్, ఈ ఓ పి ఆర్ డి పద్మావతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం అలాగే కోలాటం, సాసవల చిన్నమ్మ కథ వంటి కార్యక్రమాలను నిర్వహించగా గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,చుట్టుపక్కల ప్రజలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

**విడవలూరు నవంబర్ 28 సూర్య న్యూస్** మండలం లోని రామచంద్రపురం గ్రామ అయ్యప్ప స్వాముల అద్వర్యం లో అయ్యప్ప స్వామి కి పడి పూజ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు, అనంతరం అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా గురుస్వామి తిరపతి మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ప్రతి ఏడాది ఇదేవిధంగా మా గ్రామంలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు, మరుసటి రోజే ఇరుముడి కట్టుకుని అయ్యప్ప స్వామి దర్శించుకోవడానికి బయలుదేరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాపులు భక్తులు పాల్గొన్నారు.

### బీసీ ఐక్యత భవన్ ఆధ్వర్యంలో పూలే....
# వర్ధంతి సందర్భంగా మెగా రక్తదానం

**కావలి నవంబర్ 28 సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా గురువారం కావలి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరాన్ని బ్లడ్ వారియర్స్ టీం సహకారంతో బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్ రావు,గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు,ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు ప్రారంభించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బ్లడ్ వారియర్స్ టీం సభ్యులైన వి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్,రహీం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అబ్దుల్ అలీం, ప్రియదర్శిని మహిళా మండలి వ్యవస్థాపకులు ఖాదర్ బి,గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సోమిశెట్టి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధులుగా కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్,హాస్పిటల్ సూపర్నెంట్



పద్మావతి,బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయవాణి, జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జి అలహరి సుధాకర్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు చవల రామకృష్ణ,బొప్పా విఠల్ సాయి,రూరల్ ఎస్సై బాజీ బాబు,జనసేన జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బయ్య,సీనియర్ జర్నలిస్ట్ జయప్రతాప్ రెడ్డి, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్,లోక్ అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు ఖాదర్ భాష పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రక్తదానం చేసే వారిని అభినందించారు.అనంతరం హాస్పిటల్ లో ఉన్న వారికి రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు.మొదట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు కార్యకర్తలు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### వాడపల్లి వెంకన్న దర్శించుకున్న
# టిటిడి చైర్మన్ బి .ఆర్.నాయుడు

**ఆత్రేయపురం నవంబర్ 28 సూర్య న్యూస్ :** ఏడువారాల వెంకన్నను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ టిటిడి చైర్మన్ బి .ఆర్. నాయుడు గురువారం దర్శించుకున్నారు.








కొనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ని టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు దర్శించుకున్నారు. ఆయనకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి చిత్రపటం సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఆకుల రామకృష్ణ, కె.వి సత్యనారా యణ రెడ్డి, ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ముత్యాల బాబ్జి, కంఠం శెట్టి శ్రీనివాస్, కేత శ్రీనివాస్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవలు మరువలేనవి

### వివాహ కార్యక్రమంలో సందడి చేసిన ఎమ్మెల్యే విరుపాక్షి

**హెూలగుంద నవంబర్ 28 సూర్య న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి తన కార్యకర్తలు నాయకులతో కలిసి సోమవారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి రావుపూలే మహిళల విద్యాభివృద్ధికి, సామాజిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలో తనకు తానే సాటి అన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయి పూలే ను కూడా చదివించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, ఆయన చేసిన సేవలు ప్రజల్లో చిరస్థాయిగా ఉంటాయన్నారు. అంతకు ముందు హెూలగుంద గ్రామంలో తెదేపా మాజీ కన్వీనర్ యువ నాయకుడు





వివాహ కార్యక్రమానికి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. అంతరం ఎల్లార్తి నందు అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి అయ్యప్ప భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడ్పిటిసి బావ శేషప్ప, కన్వీనర్ షఫీవుల, ఎంపీపీ తనయుడు ఈసా, వైస్ ఎంపీపీ భర్త సింధువాలం హనుమప్ప,హెూలగుంద మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తనయుడు చలవాది పంపాపతి,గిరి,దరగన్న,వైకాపా కార్యకర్తలు మరి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

# రక్తదానం...నిలుపు ప్రాణం

**గుంతకల్లు నవంబర్ 28 సూర్య న్యూస్ :** – రక్తదానం అనేది దాదాపు ప్రాణదానంతో సమానంరోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం. ఎందుకంటే...ప్రాణాపాయస్థితిలో వున్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడమంటే...అంతకన్నా పరోపకారం ఏముంటుంది.అన్నదానం, విద్యాదానం చేయాలన్నా ప్రాణమున్నంత వరకే మనిషికే చేస్తాం. అలాంటి ప్రాణాలనే నిలబెట్టే మహత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ




మాత్రమే కాదుప్రతి పౌరుడు. బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుంది. మీరు ఎందరికో ఎన్నో బహుమతులు ఇచ్చి ఉంటారు కానీ ఎవరికైనా జీవితాన్ని బహుమతిగా ఇచ్చారా రక్తదానం చేయండి జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి.గుంతకల్లు పట్టణంలోని పద్మావతి హాస్పిటల్ నందు షఫీషా అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా కసాపురంలో ఉన్నటువంటి రక్తదాత బి పాజిటివ్ అశోక్ కి సమాచారం ఇవ్వగా అతను వెంటనే స్పందించి గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు. రక్తదానం చేసినటువంటి బి పాజిటివ్ అశోక్ కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు లెజెండ్ ఖాజావలి,గోల్డ్ షాప్ రఫి తెలిపారు.

### మహాత్మా పూలేకు
# జనసేన నివాళులు

**జగ్గయ్యపేట నవంబర్ 28 సూర్యన్యూస్** పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి భాయి పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక కమల థియేటర్ సెంటర్లో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో మహాత్మా జ్యోతి భాయి పూలే విగ్రహానికి జనసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు(వాసు), మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, 13వ వార్డు కౌన్సిలర్ కాటగాని నరసింహారావు, మున్సిపల్ కొ–ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, బిసి నాయకులు ఆవాల భవానీ ప్రసాద్,చావా పిచ్చయ్య యాదవ్, కసర్ల బాలస్వామి, కాకర్ల లక్ష్మీ నారాయణ, గొల్లపూడి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి..నీ కాకమ్మ కబుర్లు ఎవ్వరూ నమ్మరు

### టీడీపీ మహిళా నగర అధ్యక్షులు రేవతి, విజయమ్మ ఫైర్

**నెల్లూరు నవంబర్28 సూర్య న్యూస్ :** మంత్రి పొంగూరు నారాయణ మీద విమర్శలు చేస్తే.. ఆకాశం మీద ఉమ్మేసిన్నట్టే అని టీడీపీ నగర అధ్యక్షురాలు రేవతి, విజయమ్మ అన్నారు.. మంత్రి నారాయణ మీద విమర్శలు చేసే స్థాయి కోర్టు దొంగ కాకానికి లేదన్నారు.. ఎన్టీఆర్ భవన్ లో వారు మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కాకాణి, ఎమ్మెల్సి చంద్రశేఖర్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.. కథలు అల్లడంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి సిద్ధహస్తులు అని.. అందులో భాగంగానే సాకేష్ పై టీడీపీ నేతలు దాడి చేసారని కట్టు కథలు చెబుతున్నారని మండిపడ్డారు. బంధువులు మధ్య జరిగిన గొడవ పార్టీలకు అంటకట్టడం దారుణం అన్నారు.వైసీపీ నేతల మీద దాడులు చేయించాల్సిన అవసరం తనకు లేదని.ఆ సంస్కారం వైసీపీ నేతలకే ఉందంటూ రేవతి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. అక్రమ కేసులు పెట్టడం దాడులు చేయించడం వైసిపి సంస్కృతి అంటూ మండిపడ్డారు.రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో బిజీగా ఉన్న మంత్రి నారాయణ పై కాకాని గోవర్ధన్ రెడ్డి చౌకబారు విమర్శలు చేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణ మనస్తత్వం తెలిసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి... విమర్శలు




చేసేటప్పుడు ముందు వెనక ఆలోచించాలంటూ హితవు పలికారు. కార్యకర్తల సంక్షేమం కోసం, వాళ్ళింట్లో జరిగే శుభ అశుభ కార్యాలకు మంత్రి నారాయణ తన సొంత నిధులను వెచ్చిస్తున్నారని.. అలాంటి గొప్ప మనసు ఎవరికైనా ఉంటుందా అని వారు ప్రశ్నించారు.. మంత్రి పొంగూరు నారాయణ పై అవాకులు చవాకులు తెలిస్తే.. చూస్తూ ఊరుకోమని.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా నేతలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### దుర్గంలో జరుగుతున్న అక్రమాలు అవినీతిపై
## సీఎం స్పందించి అరికట్టాలి

**రాయదుర్గం నవంబర్ 28 సూర్య న్యూస్** రాయదుర్గానికి సీఎం చంద్రబాబు నాయుడు రావడ సంతోషం అన్నారు బీఎస్పీ పార్టీ నాగరాజు పేర్కొన్నారు ఆయన మీడియాతో



మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు రాయదుర్గానికి రాకతో నియోజవర్గంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై దళిత భూములపై బడా బాబులు చేస్తున్న కబ్జాలపై ఇలాంటి అక్రమాలపై సీఎం స్పందిస్తారని బిఎస్పి నాగరాజు విశ్వసిస్తున్నామన్నారు, ఎన్ని ప్రభుత్వాలు మారిన రాయదుర్గంలో అభివృద్ధి శూన్యం అన్నారు సీఎం రాకతో అభివృద్ధి పథంలో నడుస్తుందా అంటూ నాగరాజు ప్రశ్నించారు, సీఎం రాకతో రాయదుర్గంలో నిముఖలికి జరుగుతున్న అక్రమాలు ఆగకపోతే సీఎంను ప్రత్యేకంగా కలిసి అక్రమాలపై దిష్టి సాధించే విధంగా సీఎం గ్రామ సభలో ప్రజలకు వరాల జల్లు కురిపిస్తాలన్నారు, బి టి పి ప్రాజెక్ట్ ఉన్న రైతులకు గతంలో రెండు పంటలకు సాగునీరు అందించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం ఒక పంట కూడా నీరు ఇవ్వలేని స్థితిలో ఉంది ప్రాజెక్టుకు మారమ్మత్త లేకపోవడంతో ప్రాజెక్టులోకి నీరు రాకపోవడంతో రైతులు దీంతో అప్పుల బాధ భరించలేక ఉపాధి వెతుక్కుంటూ రైతులు కూలీలు నగరాలకు వెళ్లి సమంత రా కాలవ ద్వారా ప్రాజెక్టుకు సాగునీరు అందించి రైతు శాశ్వత ప్రయోజనాలు కాపాడుదామని ప్రభుత్వాల వచ్చిన రైతులకు శూన్యం కనేకల్ హెచ్ ఎల్ సి పరిధిలో తుంగభద్ర ద్వారా సాగునీరు అందుతున్నప్పటికీ కాలువల ఆధునిక కరుణ సిబ్బంది కొరత వెంటాడుతుందన్నారు భూములకు ఎటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు దీనిపై ప్రత్యేకంగా దిష్టి సారించి రైతులను ఆదుకోవాలని ఉపాధినిచ్చే గార్మెంట్ పరిశ్రమ కాక వికలాంగ మారింది, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పరుగు ఇచ్చి అక్రమ పాల్పడ్డారు దీనిపై కూడా సమగ్ర విచారణ జరిపి దళిత భూములు దళితులకు చందల చేయాలని ఆయన కోరారు,

## బి ఆర్ నాయుడుకు స్వాగతం పలికిన కరుటూరి

**ఆత్రేయపురం నవంబర్ 28సూర్య న్యూస్** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నూతన చైర్మన్ గా బాధ్యతలను ఇటీవలే చేపట్టిన బి ఆర్ నాయుడు (టివి-5 చైర్మన్)



మొదటిసారిగా కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రం దర్శించుకోనున్నారు. అందులో భాగంగా ఆయన గురువారం రాజమండ్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వాడపల్లి ఆలయ పాలకమండలి మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఎయిర్ పోర్టులో వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించి, దుశ్శాలువతో సత్కరించీ స్వాగతం పలికారు. నూతనంగా టిటిడి పాలకమండలి బాధ్యతలు స్వీకరించినందుకు శు భాభినందనలు తెలిపారు. ఆయన కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు తో కలసి నేడు (గురువారం) సాయంత్రం 4గంటలకు కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ దేవీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నట్లు కరుటూరి నర్సింహరావు తెలిపారు.

### మీకు అండగా నేనున్నా-తాడిపత్రిని...
## మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దుదాం

:ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి

**తాడిపత్రి నవంబర్ 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో ని పంచాయతీ రాజ్, అర్.డబ్ల్యు.ఎస్, శాఖకు చెందిన ఇంజినీర్లు,ఎంపిడివో లు, ఈవో అర్డి. లు, పంచాయతీ








సెక్రెటరీ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల తో పట్టణంలో ని ఎమ్మెల్యే స్వగృహం నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అధికారులకు నియోజకవర్గ పరిధిలో పరిపాలన,, వారు ఎదురుకుంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటికి అక్కడిక్కడే పరిష్కరించారు.అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాబట్టి ఎమ్మెల్యే గా తాను అధికారులకు పూర్తి అండగా ఉంటానని అధికారులు నియోజకవర్గ అభివృద్ధి లో తనకు అండగా ఉండాలని కోరారు. తాడిపత్రి ని రాష్ట్రం లోనే ఒక మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దే లక్ష్యం తో పనిచేస్తున్న తనకి అధికారులు అందరు సహకరించాలని కోరారు.గ్రామాలలో కింది స్థాయి అధికారులు సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ఉన్నత అధికారులకు తెలియచేయాలని, ఉన్నత అధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు.ప్రత్యేకంగా గ్రామాలలో పారిశుధ్య సమస్య ని పరిష్కరించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జెసి అష్మిత్ రెడ్డి అధికారులకు సూచించారు.అంతేకాకుండా తాగు నీటికి సంభందించి నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు పూర్తి చేయడం వలన తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయొచ్చని అన్నారు.సిబ్బంది కొరత ఉన్నచోట్ల అభివృద్ధి కి ఆటంకం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి సమస్య లు పరిష్కరించాలని కోరారు.సమావేశం తదనంతరం అధికారులకు విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

## సబ్ పోస్ట్ ఆఫీస్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్యాపిలి నవంబర్ 28 సూర్య న్యూస్ :** ప్యాపిలి పట్టణ స్థానిక సబ్ పోస్టాఫీసు నూతన భవన నిర్మాణ పనులకు ఈ నెల 30 న శంకుస్థాపన చేయనున్నట్లు డోన్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్



చంద్ర మౌళీశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక సర్పంచ్ చెవిటి లక్ష్మిదేవితో పాటు పట్టణంలో స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులకు, పట్టణ ప్రముఖులకు ఆహ్వాన పత్రిక అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ పోస్ట్ ఆఫీస్ భవన నిర్మాణానికి సుమారు రూ. 40 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పోస్టుమాస్టర్ మోహన్ నాయక్, సిబ్బంది నజీర్,మధు, చంద్ర తదితరులు ఉన్నారు.

# వెనుకబడ్డ ఆలూరు నియోజకవర్గంపై దృష్టి సారించండి

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరిన మాజీ మంత్రి మూలింటి మారెప్ప

**కర్నూలు బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్:** రాష్ట్రంలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని మాజీ మంత్రి మారెప్ప డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరారు. ఈ సందర్భంగా గురువారం ఢిల్లీలో పవన్ కళ్యాణ్ ను కలిసి ఆలూరు నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఆలూరు నియోజకవర్గం ఎవరు వచ్చిన వెనుకబాటు తనానికి గురవుతోందని దీనివల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ నియోజకవర్గంలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్యతోపాటు, రైతులు సాగునీటి కోసం కూడా బెంబేలెత్తుతున్నారన్నారు. అంతేకాకుండా ఇక్కడ రహదారులు అధ్వానంగా ఉన్నాయని, ఉపాధి పనులు లేక ప్రజలు వలస వెళుతున్నారని, అలాగే ఇక్కడి ప్రజలకు



జీవనాడిగా ఉన్న వేదవతి నిర్మాణ దశలోనే పనులు ఆగిపోవటం వల్ల రైతులకు సాగునీరు కూడా అందటం లేదన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల అభివృద్ధి జరగాలంటే వేదవతి నగరడం ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులను కోరిక వ్యతిరే పూర్తి చేయాలని అలాగే వలసలను ప్రభుత్వం ప్రోత్సహించకుండా స్థానికంగానే పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధరలకు కూడా కల్పించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరినట్లు ఆయన తెలిపారు. వీటన్నింటినీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే ఒక్కొక్కటిగా ఆలూరు నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపినట్లు అన్నారు.

### మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి నివాళులు అర్పించిన
## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పులివెందుల నవంబర్ 28సూర్య న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో పులివెందుల పట్టణంలోని వైఎస్ జగన్ క్యాంప్ కార్యాలయం లో జ్యోతి రావు పూలే



134వ వర్ధంతి సందర్భంగా మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి మరియు వైఎస్సార్సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడా నికి కృషి చేసిన సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా మహిళ విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే విద్యను నేర్పించి తన ద్వారా ఎంతో మంది మహిళలకు విద్యను అందించిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. కావున యువత అందరూ పూలే అడుగుజాడల్లో నడిచి వారి ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు.

## విద్యతోనే మంచి భవిషత్తు

జిల్లా విద్యాశాఖ అధికారి



**మహానంది నవంబర్ 27 సూర్య న్యూస్** విద్యతోనే మంచి భవిషత్తు ఉంటుందని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి అన్నారు.గురువారం మహానంది మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక శ్రద్ధతో చదివించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఉపాధ్యాయులు పాఠశాల సమయాన్ని పాటించాలని కోరారు.గుడ్లు, చెక్కి లను పరిశీలించారు. ఆయన వెంట ఎం ఈఓ రామసుబయ్య, ఎం ఆర్ పి తిమ్మయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా నందీశ్వర పూజలు



**మహానంది నవంబర్ 27 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నందీశ్వరు నికి పూజను గురువారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఈ,ఓ ,నల్ల కాలువ,శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నందీశ్వరునికి వేదపండితులు రవి శంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ బట్, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మలు పాలాభిషేకం, సుఘందాబి షేకం,ఘుందాబి షేకం,షోడోషోపచార పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పొటాష్ వాడకం అలవర్చుకోవాలి

కోవూరు ఏడిఏ డి .సుజాత

**కొడవలూరు నవంబర్ 28 సూర్య న్యూస్** రైతులందరూ కచ్చితంగా దుక్కిలో పొటాష్ ఎరువులు వాడకం అలవర్చుకోవాలని తద్వారా మొక్కకు వ్యాధులను తట్టుకునే శక్తి



వస్తుందని కోవూరు ఏడిఏ డి. సుజాత తెలిపారు. ఆమె కొడవలూరు మండలం కొడవలూరు గ్రామంలో నిర్వహించిన పొలను పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అదే విధముగా రైతులందరూ వేప నూనె ను వరిలో పిచికారి చేసుకోవడం వల్ల తొలి దశలో గుడ్డు ద్వారా చిన్న లార్వా దశలో వచ్చేటటువంటి తెగులు నుంచి పంటను కాపాడుకోవచ్చని అన్నారు. వ్యవసాయం సాగులో రైతు సమస్యలకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉపయోగపడుతుందని దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ, సి .హెచ్. ఎస్ .లక్ష్మి ,ఎ ఇ ఓ పి .వెంకట్రావు ,విఏఏ జి .కవిత ,మహేష్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

### ఎస్ టి యు ఆధ్వర్యంలో ఆలూరు తాలూకా
## వార్షిక కౌన్సిల్ సమావేశం

ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ

**కర్నూలు బ్యూరో నవంబర్ 28 సూర్య న్యూస్:** ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అలాంటి వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోని ఉపాధ్యాయుల



సమస్యల పట్ల సరైన పరిష్కారాన్ని చూపాలని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో ఎస్ టి యు ఆధ్వర్యంలో తాలూకా వార్షిక కౌన్సిల్ సమావేశాన్ని ఎస్టియు నాయకులు బంటనహాళు నాగరాజు నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలూరు నియోజకవర్గం లోని ఆలూరు, చిప్పగిరి ,హొలగుంద, హాలహర్వి తదితర మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా అపార్ పై వివిధ రకాల ఇబ్బందులు, సీబీఎస్ఈ సిలబస్ ను వివిధ రకాల మీడియంలో కొనసాగాలని, ఎస్ఎస్సి పరీక్షలు ఏ మీడియం పై పరీక్ష రాసే విధానం స్పష్టత, ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బకాయిలు,ఐఆర్, చెల్లింపులు, విద్యా వాలంటీర్లను పునరుద్ధరించాలని మరియు ఇతర సమస్యలపై సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలలోని ఎస్టియు ఉపాధ్యాయులు ఖలందర్,మూసా, రాందాసు, వెంకటేష్, హనుమంతప్ప, ఈరన్న, ధనుంజయ తదితర మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తుగ్గలి గ్రామంలో టిడిపి సభ్యత
## నమోదు కార్యక్రమం

**తుగ్గలి నవంబర్28 సూర్య న్యూస్** కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన అజెండా అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక శాఖ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందని తెలియజేశాడు.ఈ సందర్భంగా గురువారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు ఆదేశాల మేరకు తుగ్గలి నాగేంద్ర ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల సంక్షేమం కొరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని వారు తెలియజేశారు.ప్రతి కార్యకర్త వంద రూపాయల సభ్యత్వ నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు తెలుగుదేశం పార్టీ ఆర్థిక భరోసాను కల్పిస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు ,అల్లా బకాస్, హయ్యద్ భాష,ఫీల్డ్ అసిస్టెంట్ బాలు,సీనియర్ మేటి అరవ భీముడు మరియు గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పొలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో
## మృతి చెందిన రైతు ఈడిగ విరుపన్న

**హొళగుంద నవంబర్ 28 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని గడుపుతున్న ఈడిగ విరుపన్న (49) బుధవారం సాయంత్రం పొలంలో ట్రాక్టర్ తో పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు



తెగి పోవటంతో వాటిని తిరిగి కరెంటు స్తంభానికి అమర్చడానికి వెళ్లి విద్యుత్ షాక్ కు గురికావడంతో ఆయనను మెరుగైన చికిత్స నిమిత్తం బుధవారం సాయంత్రం బళ్లారి ఓ పి డి హాస్పిటల్ కు తరలించారు. అయితే మృతుడు ఈడిగ విరుపన్న చికిత్స పొందుతూ కోలుకోలేక గత రాత్రే మరణించారని, మృతిని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు స్థానికులు తెలిపారు. విద్యుత్ షాక్తో మృతి చెందిన విరుపన్న కు ప్రభుత్వ ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన మంత్రి నాదెండ్ల

**పెదన నవంబర్ 28 సూర్య న్యూస్ :** పెదన నియోజకవర్గంలోనే గూడూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ప్రభుత్వం గతంలో 17% తేమశాతం ఉండగా ప్రస్తుతం రైతులను దృష్టిలో పెట్టుకుని వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రైతులు ఏ విధంగానూ ఇబ్బంది పడకూడదని గ్రామ శాతాన్ని 24 శాతం పెంచారని ఆయన రైతులకు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఏ విధంగా కొంటున్నారని సేకరణ ఏ విధంగా ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గూడూరు ,చిట్టి గూడూరు, తరగటూరు గ్రామాల్లో రైతులతో సమీక్షించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా దాన్ని కొనుగోలు చేస్తామని డబ్బులు కూడా బ్యాంకుల్లో వేయడం జరుగుతుందన్నారు. దాన్ని సేకరణకు సంచులు కొరత



ఏర్పడకుండా చూడాలని, వెహికల్స్ పెంచాలని స్థానిక ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మంత్రికి తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాలుగా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సంచులు రేపటి లాగా వస్తే అని హామీ ఇచ్చారు. వాతావరణం బాగోక ఫ్యామ శాతాన్ని పెంచడం జరిగిందని 24% ఉన్న తీసుకోవాలని మీకు ఏదైనా ఇబ్బందులు పెడితే వెంటనే తెలియజేయాలని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి పద్మావతి,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఆంజనేయ ప్రసాద్, స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 28సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డులోగల, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఉదయ్ నరసింహ పుట్టినరోజు శుభ



సందర్భంగా అగాపే ఆశ్రమంలో వారికి భోజనాలు సిద్ధపరిచారు. బోయరెడ్డి పల్లె న్యూ పెన్నా సిమెంట్ లో పనిచేస్తున్న బి మురళి, భార్య మానస ,కుమారులు ఉదయ్ నరసింహ, ప్రశాంత్ నరసింహ,వీరి కుటుంబం తమ కుమారుని పుట్టినరోజు శుభ సందర్భంగా కుటుంబముతో కలిసి ఆశ్రమంలో ఉంటున్న వారందరికీ అన్నదానం చేశారు. వారితోపాటు పుష్పలత, కరుణాకర్ ,పర్వత రెడ్డి, వెంకటరంగయ్య , బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ కుమారునికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## అణ గారిన వర్గాల విముక్తి ప్రధాత...
# మహాత్మా జ్యోతి రావు పూలే -సాకే నరేష్

**అనంతపురం నవంబర్ 28సూర్య న్యూస్ :** అనంతపురం నగరంలోని బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ మాట్లాడు తూ బీసీలకు విద్యా ,వైద్యం, ఆరోగ్యం, ఉపాధి మరియు రాజ కీయంగా రిజర్వేషన్ కల్పించి నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అలాగే బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆరోపించారు. అలాగే జ్యోతిరావు పూలే యొక్క ఆశయాలను మరియు వారి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్, న్యాయవాదులు, రంగనా యకులు, గుజ్జల పోతులయ్య, రామన్న లక్ష్మీనారాయణ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం నవంబర్ 28సూర్య న్యూస్ :** అనంతపురం ఆర్ డి టి విశ్రాంతిభవనంలో ఉన్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు . పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లా లో విద్యాభివృద్ధికి తగిన సహకారం ఇవ్వాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ గారిని ప్రత్యేకంగా కోరారు. అలాగే పుట్టపర్తి నియోజవర్గ పరిధిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సి పల్ సెక్రటరీ కోన శశిధర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. సత్య సాయి జిల్లా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే అక్రమంగా డిప్యూటేషన్ పై వచ్చిన వారిని అక్కడ నుండి బదిలీ చేసి , ఆస్థానంలో అర్హులైన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతపురం ఉమ్మడి జిల్లాల విద్యా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కోన శశిధర్ వారికి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## సాగునీటి సంఘ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి
# చర్యలు చేపడుతున్నాం
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి నవంబర్ 28సూర్య న్యూస్ :** సాగు సంఘ ఎన్నికలు సమర్థవంతంగానిర్వహించడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ కు వివరించారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ సాగునీటి సంఘాల ఎన్నికలపై ముందస్తు ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కొన్ని సూచనలు జారీ చేశారు. కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూసాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆమోదం తెలిపి ఉన్నదని తెలిపారు. జిల్లాస్థాయిలో మైనర్ ఇరిగేషన్ 214 సంఘాలు ఉన్నాయని, మీడియం ఇరిగేషన్ సంఘాలు 16 ఉన్నాయని మొత్తం 230 సంఘాలు ఉన్నాయని తెలిపారు. డిసెంబరనెల 5 వ తారీకు నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. మరియుసాగు నీటి సంఘాలకు 8 వ తేదీ ఎలెక్షన్ జరుగుతుంది మరియు ప్రాజెక్టు కమిటీలకు 14 వ తారీకు ఎలక్షన్ జరుగును. సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ సారథి ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాద్రి, ఏ ఈ ఈ జమునా బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయునికి...
# గురుబ్రహ్మ రాష్ట్ర అవార్డు

**పుట్టపర్తి నవంబర్ 28సూర్య న్యూస్ :** పుట్టపర్తి ప్రశాంతి గ్రామనికి చెందిన రిటైర్డ్ ఎస్జీటీ ఉపాధ్యాయునికి మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు గురు బ్రహ్మ అవార్డును గురువారం ప్రధానం చేశారు.గతంలో ఇతని వద్దచదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానిక స్థానానికి వెళ్లారని, ఈయన విద్యా రంగానికి సమాజానికి చేసిన సేవలను గుర్తించి వారు ఈ పురస్కారాన్ని అందజేసినట్టు తెలిపారు. అవార్డును విశాఖపట్నంలో ఈ అవార్డును మదర్ తెరిసా సోషల్ వెల్ఫేర్ వ్యవస్థాపకుడు కృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు. దీనితోపాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వెంకటరత్నం 2002లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, 2004లో ఉత్తమ లిటరసి ఆర్గనైజర్ గా మూడుసార్లు, 2018లో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా , 2019లో ఘంటసాల నేషనల్ అకాడమీ నుండి అవార్డు, నేడు మదర్ తెరిసా సేవా సంస్థ తరఫున అవార్డు ఆయన్ను వరించింది. ఈ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ బృందాలు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

**యాడికి నవంబర్ 28 సూర్య న్యూస్** మండలంలోని రాయలచెరువులోని లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ... మా లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రతినెల చివరి గురువారము ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, దీనికి బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ, వెనుకబడిన మా యాడికి మండల గ్రామ ప్రజలందరికీ ఉచితంగా ఈ కంటి ఆపరేషన్లు నిర్వహించడం నిజంగా



చాలా సంతోషంగా ఉందని, ఈ శిబిరంలో ఆపరేషన్లకు ఎంపికైన 26 మందిని ఉచితముగా బస్సులో బెంగళూరుకు తీసుకొని వెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి మరల ఉచితంగా గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, ఈ శిబిరము నందు సేవలను వినియోగించుకున్న వారు మరి కొంతమందికి తెలియజేసి వారికి కూడా ఈ సేవలు అందేల చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెల్లా సూర్యనారాయణ రవి ప్రసాద్, సత్యనారాయణ, ప్రసాద్, ఇస్మాయిల్, శేషనందరెడ్డి, కుల శేఖర్, కత్తి రమేష్, మురళీకృష్ణ, జయరామిరెడ్డి, రాం మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో
# ఎక్సైజ్ ఆధ్వర్యంలో దాడులు
### డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దాడులు
### మూడు వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం : డిఈపివో సిహెచ్ లావణ్య







**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 28 సూర్య న్యూస్:** జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గురువారం డ్రోన్ ద్వారా సర్వే చేపట్టి అక్రమంగా నిలవ ఉంచిన బెల్లం ఊట ను గుర్తించి ధ్వంసం చెయ్యడం జరిగిందని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య తెలియ చేశారు. రాజమహేంద్రవరం ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ నార్త్, సౌత్ స్టేషను పరిధిలోని బృందాలతో కలిసి గోంగూర లంక, వెంకటనగరం లంక, పిచుక లంక, బొబ్బిలి లంక వద్ద డ్రోన్ ఉపయోగించి సంయుక్త దాడులు నిర్వహించామనీ తెలిపారు. .ఉత్తర మరియు దక్షిణ స్టేషన్ పరిమితుల్లో మరియు 1800 లీటర్లు ,150 కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నామ న్నారు. అదే విధంగా దేవరపల్లి స్టేషన్ పరిధిలో 1200 లీటర్ల బెల్లం ఊట ను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా బెల్లం ఊట నిల్వలు ఉంటే సమాచారం అందించి సహకరించాలని, అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

# నష్ట పరిహారానికి కృషి చేస్తా...
### టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి
### చిట్టేచర్ల పంచాయతీలో పంట నష్టాన్ని పరిశీలిస్తున్న వైనం

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 28 సూర్యన్యూస్ :** ఏనుగుల దాడులలో రైతులు కోల్పోయిన పంట నష్టానికి, ప్రభుత్వం పరిహారం చెల్లించే విధంగా తన వంతు కృషి చేస్తానని టిడిపి



చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. బుధవారం రాత్రి చిట్టే చర్ల పంచాయతీలో కొమ్మలకాలువ కు చెందిన రైతు రమేష్ సిద్దేశ్వర సుబ్రమణ్యం రెడ్డి మల్లేశ్వర్ కుమార్ వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. అధ్యక్షుడు బెల్లంకొండ మురళి, సర్పంచ్ నాగ చెంగమ నాయుడు,పంచాయతీ కార్యదర్శి సబితా, రెవెన్యూ వీఆర్వో మారుతీ రావు లతో కలిసి పంట నష్టాలను పరిశీలించారు. పంట నష్టాన్ని కోల్పోయిన రైతు రమేష్ మాట్లాడుతూ చేతికి అందిన పంటను ఏనుగులు ధ్వంసం చేయడంతో తమను అప్పుల బాధల్లోకి నెట్టేసాయని కన్నీటి పర్యాంతమయ్యారు. అధ్యక్షుడు బెల్లంకొండ మురళి రైతు రమేష్ ను ఓదారుస్తూ గత రెండు వారాలుగా ఏనుగులు బీభత్సం సృష్టిస్తూ పంటలను ధ్వంసం చేయడంతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలాగా ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ సహాయం అందేలాగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఇందుకోసం ఏ రైతు చింతించాల్సిన పని లేదని అన్నారు. రాత్రిపూట వ్యవసాయ పంట పొలాల దగ్గర రైతులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.పంట నష్ట అంచనాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సహదేవరెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,రవీంద్ర రెడ్డి, చంద్రారెడ్డి, మల్లీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడిన వర్గాల కోసం అలు పెరగని పోరాటం చేసిన
# గొప్ప మహానేత జ్యోతిరావు పూలే
### గోకవరం గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు చర్యలు
### విశ్వహిందూ ధర్మ పరిరక్షణఅధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 28 సూర్య న్యూస్:** వెనకబడిన వర్గాల కోసం , అలు పెరగని పోరాటం చేసి వారి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప మహానేత జ్యోతిరావు పూలే



అని విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లో జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇన్నేళ్లు గడిచిన జ్యోతిరావు పూలే నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆనాటి రోజుల్లోనే అంటరానితనం నిర్మూల, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప మానవతవాదని కొనియాడారు. ఆయనతో పాటు అయన భార్య సావిత్రి పూలే కూడా పోరాటాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. సమాజాన్ని ఎదుర్కొని ధైర్యంగా నిలబడి ఎలా పోరాటం చేయాలి అనేది జ్యోతిరావు పూలేని చూసి నేర్చుకోవాలని అన్నారు. సమజ సేవకు, దళితుల అభ్యున్నతకు ఎన్నో పోరాటాలు చేసిన జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గోకవరం గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు, దళిత నాయకులతో కలిసి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దళిత నాయకులు, యువకులను ఆహ్వానించి అందరి సమక్షంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అంటరానితనం అనే భావన లేకుండా దళితులందరినీ తన సొంత మనుషుల్లాగా భావించే ఏకైక వ్యక్తి కంబాల శ్రీనివాసరావు మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, దళిత యువత నాయకులు పాల్గొన్నారు.

## నేత్ర కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్
# పిడుగు విజయభాస్కర్‌కు అరుదైన గౌరవం
### ఇండియన్ మెడికల్ నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ అవార్డుకు ఎంపిక

**రాజమహేంద్రవరం (సిటీ ) నవంబర్ 28 సూర్య న్యూస్:** నేత్ర కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ పిడుగు విజయభాస్కర్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆ విషయాన్ని ఐఏంఏ జాతీయ కార్యదర్శి డాక్టర్ అనీల్ కుమార్ ఇమెయిల్ ద్వారా విజయభాస్కర్ కు సందేశం పంపారు. కాగా విజయభాస్కర్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాజమండ్రి శాఖకు గత 8 సంవత్సరాలుగా గౌరవ కార్యదర్శి ఉన్నారు. కంటి వైద్యుడిగా లక్షకు పైగా కంటి ఆపరేషన్లు చేసి, సమాజానికి చేసిన విశిష్ట సేవలను గుర్తించి, ఆయన



అస్థిరమైన అంకితభావానికి గాను ఐఏంఏ జాతీయ కార్యవర్గం వారు ఈ జాతీయ అవార్డును ప్రకటించారు. ఈ అవార్డును డిసెంబర్ 27న హైదరాబాద్ లో జరిగే ఐఏంఏ నేషనల్ కాన్ఫరెన్స్ లో ప్రధానం చేస్తారు.

# దుకాణం ప్రారంభోత్సవంలో బండి కిష్టప్ప

**రాయదుర్గం నవంబర్ 28 సూర్య న్యూస్** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివిధ శుభ కార్యక్రమాల్లో పాల్గొని అభినందనలు తెలిపారు.గురువారం అయన ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న సభలతో కలసి నిశ్చితార్థం కార్యక్రమం, నూతన హర్ష జగ్గేరి టీ పాయింట్ ప్రారంభోత్సవంలో పాల్గొని తమ ఆశీస్సులుచెప్పారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ ఉద్యోగి బోయ ఈశ్వర్ దంపతుల ఆహ్వానం మేరకు పట్టణంలోని శ్రీ హటకేశ్వర స్వామి కళ్యాణమండపంలో నిర్వహించిన తన కుమార్తె శృతిలయ అజిత్ కుమార్ ల నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని కాబోయే





నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కొడగల్ రుద్ర దంపతుల పిలుపుమేరకు టీ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమం పూజల్లో పాల్గొని మీ వ్యాపారం దినదినాభివృద్ధి జరగాలని ఆశీస్సులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు కావలి రవి, సభ్యులుఅజయ్ టైలర్ రఘు, నీరగంటి శ్రీనివాసులు, సిద్ధప్ప, మల్లికార్జున, పులకుర్తి చంద్ర, పులకుర్తి ప్రకాష్, నాయకుల చంద్ర, మిత్రులు గాజుల భీమరాజులు తదితరులు పాల్గొన్నారు.